


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :199 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 24 - జనవరి - 2026

## గణతంత్ర వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' శకటం కళజోళ్లతో సెక్యూరిటీ




- భద్రత దృష్ట్యా ఈ సారి గణతంత్ర వేడుకల్లో అత్యాధునిక టెక్నాలజీ వినియోగించనున్న పోలీసులు
- దీనివల్ల భౌతిక తనిఖీలు లేకుండానే, క్షణాల్లో నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకునే అవకాశం

ఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఈసారి శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

## సమావేశానికి శశి థరూర్ డుమ్మా
# రాహుల్ గాంధీపై తీవ్ర అసంతృప్తే కారణమా

- కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం
- ఏఐసీసీ సమావేశానికి శశి థరూర్ గైర్హాజరు
- కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

ఢిల్లీ : కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం జరిగింది. కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు దిల్లీలో



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ పార్టీ ఎంపీ శశి థరూర్ గైర్హాజయ్యారు. కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ నెల 19న కొచ్చిలో జరిగిన మహా పంచాయత్ కార్యక్రమానికి రాహుల్ గాంధీతో పాటు శశి థరూర్ హాజరయ్యారు. ఈ క్రమంలో వేదికపై ఇతర సీనియర్ నేతల పేర్లను ప్రస్తావించిన రాహుల్ గాంధీ, అదే వేదికపై ఉన్న శశి థరూర్ పేరును మాత్రం ప్రస్తావించలేదు. దీంతో పార్టీలో తగినంత గౌరవం లేదన్న భావనలో శశి థరూర్ ఉన్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. అందువల్లే కేరళ కాంగ్రెస్ నేతలతో ఏర్పాటు చేసిన ఏఐసీసీ సమావేశానికి శశి థరూర్ హాజరు కాలేదని పేర్కొన్నాయి. మిగతా..2లో

## డీఎంకేకు కౌంట్ డౌన్ ప్రారంభం- తమిళనాడులో
# ఎన్ డీఏ ప్రభుత్వ ఏర్పాటు పక్కా

- తమిళ ప్రజలు డీఎంకే, సీఎంసీలను కూల్చేందుకు నిర్ణయించుకున్నారు
- తమిళనాట బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం- మోదీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : తమిళనాడు ప్రజలు డీఎంకే, సీఎంసీలను కూల్చివేసేందుకు నిర్ణయించుకున్నారని, అక్కడ బీజేపీ-ఎన్ డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని మధురాంతకంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ విధంగా త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అధికార డీఎంకే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. డీఎంకే పాలనను విమర్శిస్తూ 'సీఎంసీ' అనే సరికొత్త సంక్షిప్త పదాన్ని ఆయన ప్రయోగించారు. "తమిళనాడు డీఎంకే దుష్పరిపాలన నుంచి విముక్తి పొందాలని కోరుకుంటోంది. నిజానికి డీఎంకే అంటే జమీా (అవినీతి, మాఫియా, నేరాలను మిగతా..2లో

## అందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు.. సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్




- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు.
- లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారు అని ప్రశ్నించారు.

హైదరాబాద్, జనవరి23 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మేడారం జాతరకు దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లు

- ఈ నెల 28, 29 తేదీల్లో అందుబాటులో రైల్వే ప్రత్యేక సర్వీసులు
- వరంగల్, కాజీపేట స్టేషన్ల నుంచి ఆర్టీసీ భారీగా బస్సులు
- రైల్వే, ఆర్టీసీ సమన్వయంతో భక్తులకు సులభతర ప్రయాణం
- భక్తుల కోసం హనుమకొండ నుంచి హెలికాప్టర్ సేవలు కూడా




హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర తేదీలు సమీపించాయి. ఈ నెల 28న ప్రారంభం కానున్న ఈ మహోత్సవానికి కోట్లాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సమన్వయంతో

## జనగామలో మంత్రి సీతక్క
# పర్యటనలో ఉద్రిక్తత




- అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట
- కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించిన ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకుల అభ్యంతరం

# శ్రీవారికి భారీ విరాళాలు.. ఒకే రోజు కోట్లలో కానుకలు



- పీఎల్ఆర్ కన్స్ట్రక్షన్స్ సంస్థ నుంచి రూ.2.50 కోట్ల విరాళం
- మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా రూ.44 లక్షలు విరాళం
- టీటీడీలోని వివిధ ట్రస్టులకు ఈ విరాళాలను కేటాయింపు

తిరుపతి : తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళాలు అందాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ, అలాగే ఓ విద్యాసంస్థల అధినేత వేర్వేరుగా స్వామివారికి కోట్లాది రూపాయలను కానుకగా సమర్పించారు. ఈ విరాళాలను టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ సేవా ట్రస్టులకు కేటాయించారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ, టీటీడీ ట్రస్టులకు మొత్తం రూ. 2.50 కోట్లు విరాళంగా ఇచ్చింది. సంస్థ ప్రతినిధి రాజగోపాలరాజు, శ్రీవారి ఆలయంలోని మిగతా..2లో

# సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారు



- సిట్ విచారణ సీరియల్‌లా సాగుతోందని ఎద్దేవా
- సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని ఆగ్రహం
- కేసీఆర్ దారుణాలతో కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని విమర్శ
- కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం లేదని వ్యాఖ్య

హైదరాబాద్: సిరిసిల్లను కేంద్రంగా చేసుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్రమంగా ఫోన్లను ట్యాపింగ్ చేయించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్ మాదిరిగా సాగుతోందని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన దారుణాల వల్ల కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్




- 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు
- ఈ-లాటరీ పద్ధతి ద్వారా ప్లాట్ల కేటాయింపు
- ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్ల కేటాయింపు

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...
# బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్

అమరావతి : "టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం




వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరఫున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా మిగతా..2లో

## లోకేశ్‌కు పవన్ కల్యాణ్
# జన్మదిన శుభాకాంక్షలు




- లోకేశ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం
- పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా వ్యవస్థలో లోకేశ్ మార్పులను కొనియాడిన జనసేనాని
- ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పనకు లోకేశ్ చేస్తున్న కృషిపై పవన్ హర్షం

మొదటి పేజీ తరువాయి

## లోకేశ్‌కు పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి కోసం లోకేశ్ పడుతున్న తపనను, ఆయన విజన్‌ను ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకున్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో లోకేశ్ తీసుకువస్తున్న వినూత్న మార్పులు భావి తరాలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పవన్ పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు లోకేశ్ వేస్తున్న అడుగులు అభినందనీయమన్నారు. కేవలం విద్యారంగమే కాకుండా, ఐటీ మంత్రిగా రాష్ట్రంలో దిగ్గజ సంస్థల స్థాపనకు లోకేశ్ చేస్తున్న కృషి యువతకు కొత్త ఆశలు చిగురింపజేస్తోందని కొనియాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా లోకేశ్ సిద్ధం చేసిన ప్రణాళికలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాయని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో లోకేశ్ నిరంతరం కొనసాగుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయనకు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో వీరిద్దరి మధ్య ఉన్న ఈ సాన్నిహిత్యం, పరస్పర గౌరవం రాష్ట్ర రాజకీయాల్లో ఒక సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.

## శ్రీవారికి భారీ విరాళాలు..
## ఒకే రోజు కోట్లలో కానుకలు

రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ విరాళంలో శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు, విద్యాదాన ట్రస్టుకు చెరో రూ.75 లక్షలు ఉన్నాయి. అలాగే బర్డ్ ట్రస్టుకు రూ.50 లక్షలు, అన్నప్రసాదం, గో సంరక్షణ ట్రస్టులకు చెరో రూ.25 లక్షలు చొప్పున అందించినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. పీఎల్‌రాజు కన్‌స్ట్రక్షన్స్ విరాళం అందించిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ భారీ విరాళం ప్రకటించారు. ఒకరోజు అన్నప్రసాద వితరణ కోసం ఆయన రూ. 44 లక్షలు అందించారు. నేడు మంత్రి లోకేశ్ పేరిట టీటీడీ అన్నప్రసాద కేంద్రంలో ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు.

## అమరావతి రైతులకు గుడ్ న్యూస్

అమరావతి : రాజధాని అమరావతి ప్రాంత రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. అమరావతి ప్రాంత రైతులకు ఈరోజు ప్లాట్ల కేటాయింపు జరగనుంది. గతంలో మాదిరిగానే ఈ-లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయించబోతున్నారు. దీనికి సంబంధించి సీఆర్డీఏ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈరోజు మొత్తం 14 గ్రామాలకు చెందిన 90 మంది రైతులకు 135 ప్లాట్లు కేటాయించనున్నారు. ఈ-లాటరీని ఈ రోజు ఉదయం 11 గంటలకు రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అలాగే, ఉండవల్లిలో మెట్ట భూములు ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్లు ఇవ్వనున్నారు. అక్కడి 201 మంది రైతులకు మొత్తం 390 ప్లాట్లు కేటాయించనున్నారు. ఉండవల్లి రైతుల కోసం మధ్యాహ్నం 3 గంటలకు ఈ-లాటరీ నిర్వహిస్తారు. మరోవైపు, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు భవిష్యత్ అవసరాలు, విస్తరణ కోసం భూ సేకరణ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు జరగడం అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జనగామ పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుల మధ్య మాటల యుద్ధం జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సీతక్క, పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కాదని, ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాల్లో ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మరోవైపు, కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించగా, ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేయగా, బీఆర్ఎస్ శ్రేణులు 'జై పల్లా' అంటూ ప్రతి నినాదాలు చేశారు.

## మేడారం జాతరకు దక్షిణ
## మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లు

ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఏకంగా 28 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. మేడారానికి నేరుగా రైలు మార్గం లేనందున, సమీపంలోని ప్రధాన రైల్వే స్టేషన్లయిన వరంగల్, కాజీపేటలకు ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఈ నెల 28, 29 తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. సికింద్రాబాద్ నుంచి మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్‌తో పాటు నిజామాబాద్ నుంచి వరంగల్‌కు, కాజీపేట నుంచి ఖమ్మం, ఆదిలాబాద్ ప్రాంతాలకు ఈ రైళ్లను నడుపుతున్నారు. దీనివల్ల హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం సులభతరం కానుంది. రైళ్ల ద్వారా వరంగల్, కాజీపేట స్టేషన్లకు చేరుకున్న భక్తులు, అక్కడి నుంచి నేరుగా మేడారం గద్దెల వద్దకు వెళ్లేందుకు టీజీఎస్ఆర్టీసీ భారీ స్థాయిలో బస్సులను సిద్ధం చేసింది. రైల్వే స్టేషన్ల ప్రాంగణంలోనే ప్రత్యేక బస్ పాయింట్లను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి నిరంతరాయంగా బస్సులను నడుపుతారు. రైలు దిగిన వెంటనే బస్సు అందుబాటులో ఉండేలా రైల్వే, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. జాతర ముగిసే జనవరి 31 వరకు ఈ రవాణా సౌకర్యాలు కొనసాగుతాయి.

### ఈసారి భక్తులకు అందుబాటులోకి హెలికాప్టర్ సేవలు

ఈసారి ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి. హనుమకొండ నుంచి మేడారానికి ఈ సేవలను వినియోగించుకోవచ్చు. అయితే, ఇందులో రానుపోను ప్రయాణానికి రూ. 35,999 వరకు ఖర్చవుతుందని నిర్వాహకులు తెలిపారు. సొంత వాహనాలు లేనివారికి, ప్రైవేట్ వాహనాల అధిక ఛార్జీల నుంచి తప్పించుకోవాలనుకునే వారికి రైలు, బస్సుల అనుసంధానం ఒక గొప్ప అవకాశంగా నిలుస్తోంది. ఈ ఏర్పాట్ల వల్ల భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా వనదేవతలను దర్శించుకోవచ్చని అధికారులు ఆశిస్తున్నారు.

## సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా
## ఫోన్లు ట్యాపింగ్ చేయించారు



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవని అన్నారు. అవినీతి, అక్రమ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. దేశ భద్రత కోసం కూడా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంటుందని, దానికి తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేదని అన్నారు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జిల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో మంచి అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా విచారణ జరిపే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకునే వాళ్లమని అన్నారు. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. "బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం



గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. "క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

### రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డీఎంకేకు కౌంట్ డౌన్ ప్రారంభం- తమిళనాడులో ఎన్ డీఏ ప్రభుత్వ ఏర్పాటు పక్కా

మొదటి పేజీ తరువాయి

ప్రోత్సహించే ప్రభుత్వం). దానికి ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంతో పనిలేదు. అది కేవలం ఒక కుటుంబం కోసం పనిచేస్తోంది. డీఎంకేలో ఎదగాలంటే వారసత్వం, అవినీతి, మహిళలను దూషించడం, మన సంస్కృతిని అవమానించడం వంటివే అర్హతలు. ఈ ప్రభుత్వ హయాంలో ఎంత అవినీతి జరుగుతుందో, అది ఎవరి జేబుల్లోకి చేరుతోందో, చిన్న పిల్లాడికి కూడా తెలుసు. డీఎంకే బారి నుంచి తమిళనాడును విడిపించాలి. అందుకే తమిళ ప్రజలు డీఎంకే ప్రభుత్వాన్ని కూల్చివేయాలని నిర్ణయించుకున్నారు. ఇక్కడ బీజేపీ-ఎన్ డీఏల డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం."

- ప్రధాని మోదీ

డబుల్ ఇంజన్ సర్కార్ అవసరం!

'గత 11 ఏళ్లలో ఎన్ డీఏ ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గొప్ప కృషి చేసింది. తమిళనాడు అభివృద్ధి కోసం కేంద్రంతో భుజం భుజం కలిపి నడిచే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని' ప్రధాని అన్నారు. తమిళనాడు అభివృద్ధిలో యువశక్తి, మహిళా శక్తి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కానీ ఇక్కడి డీఎంకే ప్రభుత్వం మన యువతను మాదకద్రవ్యాలకు, డ్రగ్ మాఫియాకు అప్పగించింది. ఇక్కడ తల్లులు తమ పిల్లల గురించి ఆందోళన చెందుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తమ కళ్ల ముందే నాశనం కావడాన్ని చూస్తున్నారు. డ్రగ్ మాఫియాలు పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. వాస్తవానికి మాజీ ముఖ్యమంత్రి 'సెల్వి' జయలలిత తమిళనాడులో నేరాలను నియంత్రించడానికి చాలా కృషి చేశారు. కానీ నేడు మహిళలు చాలా బాధలు పడుతున్నారు. తిరుప్పరంకుండ్రం కొండపై కార్తిక దీపం పెట్టే విషయంలో భక్తుల హక్కులకు అండగా మా నేతలు నిలిచారు. కానీ డీఎంకే ప్రభుత్వం మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోంది. హిందూ సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు, భక్తుల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది. చివరకు న్యాయస్థానాలను కూడా వదలడం లేదు' అని మోదీ విమర్శించారు.

రైతులు, మత్స్యకారుల కోసం! "ఎన్ డీఏ సర్కార్ 'మత్స్య సంపద యోజన'ను నిర్వహిస్తోంది. ఈ పథకం కింద మత్స్యకారులకు డీప్ సీ ఫిషింగ్ బోట్లను అందిస్తున్నారు. అంతేకాదు వారికి 50వేల కిసాన్ క్రెడిట్ కార్డులను కూడా ఇచ్చారు. ఎన్ డీఏ ప్రభుత్వం చిన్న రైతులు, మత్స్యకారులను సహకార సంఘాలతో అనుసంధానిస్తోంది. అంతేకాదు కర్షకుల కోసం రైతు ఉత్పత్తిదారు సంస్థల (ఎఫ్ పీఓ)కు గొప్ప ప్రాధాన్యత ఇస్తోంది. తమిళనాడుకు ఆహార ప్రాసెసింగ్ కు సంబంధించిన అపారమైన సామర్థ్యం ఉంది. అందుకే తమిళ రైతుల,



మత్స్యకారుల ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరేలా ఎన్ డీఏ సర్కార్ కృషి చేస్తోంది" అని మోదీ అన్నారు.

కూటమి బలప్రదర్శన

ఎన్నికల సంవత్సరంలో ప్రధాని మోదీ తొలిసారి తమిళనాడులో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి, ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ , పీఎంకే నేత డాక్టర్ అన్బుమణి రామదాస్ , టీఎంసీ-ఎం నేత జీకే వాసన్ తదితర అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ విధంగా ఈ ర్యాలీ ఎన్ డీఏ కూటమి బలప్రదర్శనగా నిలిచింది.

## గణతంత్ర వేడుకల్లో 'ఆపరేషన్ సిందూర్' శకటం కళ్లజోళ్లతో సెక్యూరిటీ

మొదటి పేజీ తరువాయి



సైనికదళాలు ఆపరేషన్ సిందూర్ శకటాన్ని ప్రదర్శించనున్నాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. భీకర వైమానికదాడులతో బెంబేలెత్తిపోయిన దాయాది దేశం కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. ఆపరేషన్ సిందూర్ భారత ఆయుధ సంపత్తితోపాటు త్రివిధ దళాల పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో గణతంత్ర వేడుకల పరేడ్‌లో ఆపరేషన్ సిందూర్ శకటాన్ని సైనిక బలగాలు ప్రదర్శించనున్నాయి. "ఆపరేషన్ సిందూర్‌ను ఈ శకటం ద్వారా ప్రదర్శించబోతున్నాం. కేవలం 88 గంటల్లో పాకిస్థాన్‌పై ఎలా విజయం సాధించామో చెప్పబోతున్నాం. ప్రధాన టార్గెట్లను ధ్వంసం చేశాం. మొదటిరోజు రాత్రి 9 ఉగ్రస్థావరాలపై దాడులు చేసిన విషయాన్ని చూపబోతున్నాం. గగనతల రక్షణకు ఉద్దేశించిన ఎల్-70 గన్స్, ఆకాశ్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టిలరీ ఆయుధాలు, మొదటిరోజే ఉపయోగించిన రఫేల్ ఫైటర్లను శకటంలో ఏర్పాటు చేశాం. బ్రహ్మోస్ క్షిపణుల ద్వారా పాక్ వైమానిక స్థావరాలు, హ్యాంగర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, రన్‌వేలను ధ్వంసం చేశాం. ఎస్-400 క్షిపణీ అత్యంత దూరంలో ఉన్న పాకిస్థాన్‌కు చెందిన ఏడబ్ల్యూసీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ధ్వంసం చేసింది. 300కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించింది." అని సైనిక కమాండర్ మనీశ్ పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది జరగబోయే గణతంత్ర వేడుకల కోసం పోలీసులు ఈసారి అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. దేశంలో ఉగ్ర దాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రణాళిక రచిస్తున్నట్లు నిఘా సంస్థలు హెచ్చరించిన వేళ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అందులో భాగంగా అత్యంత ఆధునాతన ఏఐ ఆధారిత కళ్లజోళ్లను దిల్లీ పోలీసులు తొలిసారిగా గణతంత్ర దినోత్సవాల్లో ఉపయోగించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫేషియల్ రికగ్నిషన్, థర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధునిక టెక్నాలజీలు కలిగి ఉన్న ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా అనుమానితుల కదలికలపై పోలీసులు నిరంతర నిఘా పెట్టనున్నారు. ఈ కళ్లజోళ్ల ద్వారా పోలీసుల మొబైల్ ఫోన్లకు నేరగాళ్ల డేటాబేస్ అనుసంధానమై ఉంటుంది. రద్దీ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే, వారి ముఖాలను స్కాన్ చేసి క్షణాల్లో వారి వివరాలను అందిస్తాయి. కళ్లజోడు ధరించిన పోలీసు అధికారికి నేర చరిత్ర లేని వ్యక్తి కనిపిస్తే మొబైల్‌లో 'గ్రీన్ బాక్స్' కనిపిస్తుంది. ఒకవేళ పోలీసు రికార్డుల్లో ఉన్న నేరగాడు అయితే వెంటనే 'రెడ్ బాక్స్' కనిపిస్తూ హెచ్చరిస్తుంది. దీనివల్ల భౌతిక తనిఖీలు లేకుండానే, క్షణాల్లో నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. ఒక నేరగాడు 20 ఏళ్ల క్రితం ఫోటో పోలీసు రికార్డుల్లో ఉండి ఇప్పుడు తన రూపాన్ని మార్చుకున్నా ఈ కళ్లజోడు నేరస్థులను గుర్తుపడుతుందని అడిషనల్ పోలీస్ కమీషనర్ దేవేష్ కుమార్ తెలిపారు. ముఖాలను గుర్తించడమే కాకుండా ఈ కళ్లజోడుకు ఉన్న 'థర్మల్ ఇమేజింగ్' టెక్నాలజీ ద్వారా దుస్తుల లోపల దాచుకున్న ఇనుప వస్తువులు, మారణాయుధాలను కూడా ఇవి పసిగట్టగలవని చెప్పారు. కానిస్టేబుల్ స్థాయి అధికారి నుంచి ఈ కళ్లద్దాలను వాడుతారని తెలిపారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాల్లో కూడా ౩౫× ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను అమరుస్తామని వెల్లడించారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంటికి కనిపించని ముప్పును గుర్తించడానికి ఈ కళ్లజోళ్లు బాగా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

### వర్షాన్ని లెక్కచేయకుండా కవాతు కొనసాగిస్తోన్న సైన్యం

మరోవైపు, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దిల్లీలో పరేడ్ కోసం భారత త్రివిధ దళాలు సిద్ధమౌతున్నాయి. ఈ సందర్భంగా కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహాలు జరుగుతున్నాయి. ఓ వైపు వర్షం కురుసి నేల జారుడుగా మారినప్పటికీ, సైనిక దళాలు మాత్రం కవాతును ఆపలేదు. వర్షంలో తడిసిన యూనిఫాం, బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేశాయి. గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగడం, వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేయడంతో ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మార్మోగింది.

## అందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు.. సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారు.. అని ప్రశ్నించారు. రెండేళ్లు దాటినా లీకు రాజకీయాలే నడుపుతారా.. అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు.

### వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు..

సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల



మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు.

### తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

### సమావేశానికి శశి థరూర్ డుమ్మా- రాహుల్ గాంధీపై తీవ్ర అసంతృప్తే కారణమా?

అయితే కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో పాల్గొనాల్సి ఉన్నందున, పార్టీ సమావేశానికి హాజరవ్వడం కుదరదని శశి థరూర్ సమాచారం అందించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ శశిథరూర్ చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఆగ్రహం తెప్పించాయి. ఈ క్రమంలోనే శశి థరూర్‌ను పార్టీ నుంచి దూరం పెడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

## రాజధానులకూ చట్టబద్ధత అవసరమా?

దేశంలో మరే రాష్ట్రంలో లేని విచిత్ర పరిస్థితి ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటుంది. దేశంలో ఏ రాష్ట్రం తన రాజధానిని రక్షించుకోవాల్సిన అగత్యం ఏర్పడలేదు.. ఏ రాష్ట్రం ఈ స్థాయిలో రాజకీయ వ్యంగ్యాన్ని ఎదుర్కోలేదు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఒక్క రాష్ట్రానికి కూడా రాజధాని చట్టబద్ధత కోసం ప్రత్యేక చట్టం చేయాలన్న డిమాండ్ రాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రాజధానిని రక్షించుకోవడానికి చట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది .. దేశంలో ఎక్కడా ప్రభుత్వం మారితే రాజధాని మార్చాలి అనే చర్చ జరగలేదు. దేశంలో ఏ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం రాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాజధాని అంశం ప్రాంతీయ విద్వేషాలకు ఇంధనంగా మారి చట్టబద్ధత కల్పించాల్సిన స్థాయికి దిగజారి రాజధానిని చట్టంలో బంధించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాజ్యాంగానికి చట్టబద్ధత అసాధారణం!

భారత రాజ్యాంగంలో కూడా ఎక్కడా రాజధానికి చట్ట బద్ధత కల్పించాలనే నిబంధన లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనా నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారం ఉంది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల రాజధానులు ఎగ్జిక్యూటివ్ నిర్ణయాల ద్వారానే ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు చట్టం అవసరమైంది? ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజధాని మార్చే చర్చ పెట్టే రాజకీయాలు ఉన్నంత కాలం రాష్ట్రం ముందుకు వెళ్లదు. ప్రజలు అభివృద్ధి ఎరుగరు. రాజధానికి చట్టబద్ధం చేయడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రక్షణ.

ఏ కోడ్ లేని రాజధాని..

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో విశాఖ పట్నంను పరిపాలనా రాజధానిగా ప్రకటించడంతో ప్రధానంగా రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భవిష్యత్ అంధకారంలో చిక్కుకుంది. మూడు రాజధానులే తమ రాజకీయ అజెండా అని ప్రకటించి, ఎన్నికల్లో పోటీ చేసిన వైసీపీ పరాజయం పాలైంది. రాజధాని అమరావతికి ఇంత వరకు ప్రత్యేకంగా పోస్టల్ శాఖలో పిన్ కోడ్ లేదు. టెలికం శాఖకు సంబంధించి ఎస్టీడీ, ఐఎస్ఓ కోడ్ లేదు. వెలగపూడిలోని సచివాలయం, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రులు కార్యాలయాల్లో ఈ రెండు కోడ్లతోనే ల్యాండ్ ఫోన్లు కొనసాగుతున్నాయి. ప్రత్యేక పిన్ కోడ్ కేటాయింపు లేదు. ఏపీలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా? అనే సందేహం

# సాహితీ లోకం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** శ్రీశైల మల్లికార్జున శతకం సీసము (90) అన్నదమ్ములనిన ననురాగమే లేక ఆస్తిపాస్తులనుచు కుస్తి యేల తల్లిదండ్రుల యందు దయనింత జూపక కనికరమ్ము లేక మను టదేల అక్కచెల్లె లనుచు చక్కగా పిలిచేడి లెంచనట్టి మనుగ డేల బంధమ్ము లన్నియు పలుచనయిన వేళ పల్లె జీవన మను పాట లేల తేటగీతి స్వార్థ మందున మునుగక నార్తి తోడ చిత్త ముంచెద నీపైన చిద్విలాస శరణు శరణయ్య! కాపాడు శంకరయ్య! ధరణి శ్రీశైల మల్లయ్య! దండమయ్య! బండి మల్లికార్జున్

## పెబ్బేరులో లోకేష్ ఘనంగా జన్మదిన కార్యక్రమం




**విజేత పెబ్బేర్ :** పెబ్బేరులుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 43 వ జన్మదిన కార్యక్రమం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురెండు సంవత్సరల క్రితం జగన్ ప్రభుత్వం హయం లో అక్రమ అరెస్ట్ చేసి సందర్భంగా బాబు గారు క్షేమం ఉండాలని కేసు పూర్తి కోటేసిన సందర్భంగా ప్రముఖ నటుడుబండ్ల గణేష్ సంకల్పయాత్ర పెబ్బేరు జాతీయ రహదారి బైపాస్ దగ్గర రేపు 23/01/2026 ఉదయం 9 గంటలకు చేరుకుంది బండ్ల గణేష్ కు ఘనస్వాగతం పలికి అక్కడే లోకేష్43 వ జన్మదిన సందర్భంగా ఏర్పాలు చేసిన కార్యక్రమంలో బండ్ల గణేష్ మరియు తెలుగుదేశం పార్టీ రామన్ గౌడ్ ఇద్దరు కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు తిరుమలేష్ రాజు శెట్టి చంద్రబాబుఅభిమానులు పాల్గొన్నారు ఎస్. రామన్ గౌడ్ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

## మొగుళ్ల పల్లి మండలం పాత ఇసిపేట గ్రామానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రానున్న వ్యవసాయ శాఖ మంత్రి..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 23) :** జయశంకర్ భూపల పల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పాతఇస్సి పేట, చింతలపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల కు 10 కోట్ల వ్యయంతో, గిడ్డంగి సీసీఐ కొనుగోలు కేంద్రాలు , 24 వ,తేదీ, శనివారం రోజున ప్రారంభ మహోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. వస్తున్నారని మొగుళ్ళపల్లి మండల సర్పంచులు, కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని మొగుళ్ళ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుతోట కుమార స్వామి.ఒక ప్రకటనలో తెలిపారు.

## నేతాజీ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం...!



**అక్షరవిజేత మామడ:** మండలం లోని పొన్కల్ గ్రామం లో శుక్రవారం రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగడిబజార్ సెంటర్ లోని నేతాజీ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజారెడ్డి మాట్లాడుతూ....భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయం. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడు అని వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన శెట్టి రంగారావు



**అక్షర విజేత ఖమ్మం:** 58 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వేంకటేశ్వర్లుకు యాక్సిడెంట్ అయ్యి సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని కలిసి పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి మరియు నాంపల్లి శంకరయ్య తదితరులు.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## ఇస్సి పేట గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో, ఘనంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం..

### జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ముకుంద రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ నరేష్..





**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 23) :** జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా ఇసిపేట గ్రామం లో గురువారం రోజున జడ్పీహెచ?స్ పాఠశాలలో క్లస్టర్ స్థాయి క్రీడల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ముఖ్య అతిథులుగా, గ్రామ సర్పంచ్ యర,ముకుందర రెడ్డి, మరియు చింతలపల్లి సర్పంచ్ కుమ్మరి,నరేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్నోజు రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, లు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని. సీఎం క పోటీలు గ్రామీణ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి మంచి అవకాశమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్నోజు రాజేశ్వరి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు పెరుగుతాయాన్ని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. ఇసిపేట గ్రామపంచాయతీ సెక్రటరీ సునీల్. పాత ఇసిపేట గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు. రంగపురం గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీమతి. తేజస్వినీ. చింతలపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ హేమంత్. మరియు గ్రామ పెద్దలు సీనియర్ క్రీడాకారులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ క్లస్టర్ స్థాయి పోటీలలో కబడ్డీ ఓపెన్ టు ఆల్ లో ప్రథమ బహుమతి ఇసిపేట . కోకోలో రంగాపురం మరియు వాలీబాల్ ఇసిపేట ప్రథమ బహుమతి సాధించాయి .క్లస్టర్ ఇన్చార్జ్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గ మహేష్. క్రీడలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయికి సెలెక్ట్ చేయడం జరిగింది.

## రమణన్న బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు...





**అక్షరవిజేత, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి 23) :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కార్లమార్క్స కాలనీలో భూపాలపల్లి పట్టణ బిఆర?స్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఢ భూపాలపల్లి జిల్లా బిఆరస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు బిఆర?స్ పార్టీ నాయకుడు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

ఒక్కసారి మనం ఆలోచన చేయాలి ఓటు కు ఉండే ప్రాముఖ్యత మీరు గుర్తించాలి, దాని కొనసాగించాలి. ఇక్కడ ఉండే సింగరేణి కార్మికులు ఆ రోజు బొగ్గు బావులు వస్తున్నాయి అని గ్రామాల నుండి ఉపాధి కోసం వలస వచ్చి ప్రభుత్వ భూములో ఇళ్ళుకట్టుకుని ఉన్న వాళ్ళకి తెలుసు భూపాలపల్లి ఎట్లా ఉండే ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గమనిస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత మార్పు మనం చూస్తున్నాం. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు హన్మకొండ నుండి భూపాలపల్లికి రావాలంటే పెద్ద పెద్ద బొందలు ఉన్న రోడ్లు ఉండే... మరీ ఆ రోడ్డే అలా ఉంటే మన భూపాలపల్లి పరిస్థితి ఏంటో ఒక్కసారి ఉహించుకోండి. నేను బస్సులో, కారులో నేను వస్తుంటే సార్ ఇగో మా రోడ్లు అని ప్రజలు చూపెడుతుండే. భూపాలపల్లిని సరిగ్గా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి గ్రామ పంచాయతీ గా ఉన్న భూపాలపల్లిని నగర పంచాయతీ చేసి కొన్ని గ్రామాలను భూపాలపల్లి లో కలిపి మున్సిపాలిటీ చేయడం జరిగింది. దాని వల్ల భూపాలపల్లి ఒక్క జిల్లా స్థాయికి ఎదిగింది. ఈ రోజు జిల్లా కేంద్రం అయిన భూపాలపల్లి పై ఎందుకో రేవంత్ రెడ్డి కి కళ్ళు మండుతున్నాయి. ఇన్ని జిల్లాలు అవసరం లేదని మేడారంలో మంత్రివర్గ సమావేశం పెట్టి జిల్లాలను కుదించేందుకు ఒక్క కమిటీ ఏర్పాటు చేసిన జిల్లాల్ని తొలగించే దాంట్లో మొదటి జిల్లా భూపాలపల్లి అనే విధంగా చేసిండు. ముఖ్యమంత్రికి పరిపాలన చేసే శక్తి లేదు,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే ధైర్యం లేదు. సమస్య పరిష్కారం చేయమని అడిగితే కొత్త సమస్యలను సృష్టిస్తున్నారు.కొత్త కొత్త ట్రిక్స్ తో పరిపాలన చేస్తున్నాడు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన గోదావరి జలాలు ప్రతి ఇంటికి వచ్చినాయి, రోడ్లు, సైడ్రైన్స్ ప్రజలకి మెరుగైన సౌకర్యాలు వచ్చినాయి. జిల్లా అయింది కాబట్టి భూపాలపల్లికి మెడికల్ కాలేజీ వచ్చింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని 100 పడకల ఆసుపత్రి నిర్మించి ప్రతి రోజు వైద్య సేవలు ఎలా ఉన్నాయో అని ప్రతి నెలకి ఒక్కసారి హాస్పిటల్ విజిట్ చేశాము. కానీ దొరగారు వచ్చిన తరువాత హాస్పిటల్ పట్టించుకోవడం కాదు కదా హాస్పిటల్ లో వాళ్ళ ఊరి వాళ్ళను పెట్టి మావాళ్లు పని చేయరు కానీ జీతం ఇవ్వాలి అని హుకుం జారిచేసిండు. జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన మీ పక్కనే ఉన్న హాస్పిటల్ ఒక్కసారి విజిట్ చేయమని కోరినం, అది చేత కాకపోతే ఒక్క స్పెషల్ ఆఫీసర్ వేయమని కోరిన కనీసం పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఏమి హామీ ఇచ్చిండు, ఇది మా మ్యానిపేస్టో ఇది ఒక్క ఖురాన్, ఒక్క బైబిల్, ఒక్క భగవద్గీత ఇందులో ఉన్న ప్రతి హామీ నేను అమలు చేస్తామని చెప్పిండు. ఇప్పటి వరకు ఒక్క హామీ అయిన అమలైందా ప్రజలు గమనించాలి, ఆలోచించాలి. ఈ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అంట మీ అమూల్యమైన ఓటు బిఆరస్ పార్టీ కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

## సమాచార హక్కు చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం రవీందర్ నియామకం



ఎం రవీందర్ ను సన్మానించిన వి హెచ్ పి ఎస్ నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సమాచార హక్కు చట్టం ఆర్టిఐ వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం రవీందర్ నియమించినట్లు ఆర్టిఐ సమాచార హక్కు చట్టం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సోమారపు రవి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం రవీందర్ ను నియమించి సమాచార హక్కు చట్టాన్ని అందరికీ తెలిసే విధంగా గ్రామస్థాయి నుండి విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత యువతి యువకులపై ఉందని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మొదలుకొని ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సమాచార హక్కు చట్టం వివరాలు రాసిపెట్టి నూతన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సామాన్య పౌరులకు సైతం సమాచార హక్కు చట్టం గూర్చి తెలియ చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రవీందర్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సోమారపు రవి లను వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కోశాధికారి రాములు చారి, కనకరావు, నర్సింలు, వివిధ గ్రామాల వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం




18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని ,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారము వికారాబాద్ జిల్లా కల్లెక్టేట్ కార్యాలయ సమావేశము హాలు నందు 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకొని సమావేశము నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై అచంచలమైన విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన మరియు శాంతియుతమైన ఎన్నికల గౌరవాన్ని కాపాడతామని మరియు మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రతి ఎన్నికలలోనూ నిర్భయంగా ఓటు వేస్తామని దీని ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నాము." "నా భారతదేశం - నా ఓటు" "భారతీయ ప్రజాస్వామ్యానికి పౌరుడే కీలకం" జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని,పంచాయతి నుండి ప్రసిడెంట్ వరకు ఓటు ద్వారానే సాధ్యమవుతుందని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ రాజేశ్వరి,, సుధీర్ , డి ఆర్ ఓ మంగి లాల్ ,జిల్లా స్వీప్ అధికారి సత్తార్ , ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ , అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఎరా వివాన్ద స్కూల్ విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం శ్రీనివాసనగర్ లో న్యూ ఎరా వివాన్ ద స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. వసంత పంచమి వేడుకను పాఠశాలలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపారు,ఈ సందర్భంగా జ్ఞాన దేవత ఐన శ్రీ సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యా సంస్థ నిర్వాహకులు, పాఠశాల ప్రాంగణాన్ని పూల మాలలతో అలంకరించి అందంగా తీర్చిదిద్దారు,ఈ రోజు వారు పాఠశాలలో పూజలు నిర్వహించి,నూతన అడ్మిషన్ ఐన విద్యార్థులు కి అక్షర అభ్యాసం కూడా చేపించడం జరిగింది. పిల్లలకి ఇందులో భాగం గా పాఠశాల ప్రిన్సిపాల్ కే. మురళి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు, వారి విద్యా సంస్థలో నూతన అడ్మిషన్స్ ప్రారంభం అయినవీ అని తెలియజేయడం వారికీ చాలా సంతోషం గా ఉంది అని హర్షం వ్యక్తం చేసారు, కావున పిల్లల తల్లి తండ్రులు ఇట్టి విషయాన్ని గ్రహించి పిల్లల భవిష్యత్తుకి బంగారు బాట వేయాలని కోరారు, అలాగే వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. హారిక మాట్లాడుతూ పాఠశాల అంటే ఒక క్రమశిక్షణ, క్రమపద్ధతి నేర్పే స్థలం అని అలాంటి పాఠశాల ఒక దేవాలయంతో సమానం అని, పాఠశాల లో పిల్లలు జ్ఞానం పొందే ప్రదేశం అని, సమయపాలన, క్రమశిక్షణ మరియు నైతిక విలువలను నేర్చుకోవడానికి పాఠశాల ఉత్తమ వేదిక అని వారు వ్యాఖ్యానించారు.మరియు పిల్లల భవిష్యత్తుకు పాఠశాల ఎన్నికే ముఖ్యం అని సరైన పాఠశాల లో పిల్లలని చేర్పించడం ద్వారా వారి పిల్లలు భవిష్యత్ కి బంగారు బాటలు వేసినట్లు గా వారు వ్యాఖ్యానించారు.ఈ పండుగ లో భాగం గా పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

అక్షర విజేత



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ . జిల్లాలోని కోడంగల్ , తాండూర్, పరిగి ,వికారాబాద్ మున్సిపాలిటీలలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా మేడ్చల్ మల్కాజి గిరి ,వికారాబాద్ జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా మ్యాపింగ్ చేసి ప్రచురించడం జరిగిందని తెలిపారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఒక రౌండ్ పరిశీలించినట్లు తెలిపారు.ఆర్.ఓ ఏ.ఆర్.ఓ ల ను గుర్తించడం జరిగిందని తెలిపారు..పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు.బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉన్నట్లు,పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ నిర్వహణకు భవనాలను పరిశీలించినట్లు తెలిపారు.జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి బృందాల కు మెజిస్టీ రీయల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ , తాండూర్, పరిగి ,కోడంగల్ , వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తా

**ఓసి, బిసి వాళ్లు బరిలో ఉంటే తప్పుకుంటా**

**5వ వార్డు ప్రజల ఆశీర్వాదం మాకే ఉంటుంది**

**5వ వార్డుకు చెందిన రాధా విజయ్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని కొత్రేపల్లి గ్రామానికి చెందిన (5వ వార్డు)రాధా విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధా విజయ్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. ఐదవ వార్డు జనరల్ కావడం వలన ఓసీ అభ్యర్థులు కానీ, బీసీ అభ్యర్థులు కానీ బరిలో ఉంటే తప్పుకుంటానని స్పష్టం చేశారు.5వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ నాకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఐదవ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేశానని అన్నారు. ప్రస్తుతం ఐదవ వార్డు ప్రజల ఆశీర్వాదం నాకే లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచించి టికెట్ కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ నాకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 5వ వార్డ్ నుండి పోటీ చేసి గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సు అరైవ్ అలైవ్ - 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి










**అక్షర విజేత :** నారాయణఖేడ్ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ సంగారెడ్డి జిల్లా పోలీసులు నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

రోడ్డు ప్రమాదాలు మన ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ వాడటం ఓవర్ స్పీడ్ నివారించడం,మొబైల్ ఫోన్ ఉపయోగం ఆపడం వంటి సాధారణ నియమాలు పాటిస్తే చాలామంది జీవితాలు కాపాడుకోవచ్చు అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ నియమాలు పాటించి అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అరైవ్ అలైవ్ - 2026 అభియాన్ లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి అని అలాగే పోలీస్ శాఖను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కువ నిర్వహించాలని సూచించారు జిల్లా పోలీస్ శాఖ ఈ రకమైన అవగాహన కార్యక్రమాలతో ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నంలో ముందుండాలని శాసనసభ్యులు కోరారు. ముఖ్యంగా యువకులు చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నరు. యువకులు మద్యం తాగి వాహనాలు నడపడం మరియు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనాలు నడపాలి దీనికి బాధ్యత వహించాల్సింది యువత తల్లిదండ్రులని కావున వారు కూడా వారి పిల్లలకు ఇవ్వకుండా వారిని నచ్చా చెప్పాలని ఎమ్మెల్యే తల్లిదండ్రులకు సూచించారు. చివరగా ఎమ్మెల్యే దయచేసి ఎవ్వరకూడ మద్యం తాగి మరియు లైసెన్స్ లేని డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మీ ప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూసుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలి ఎమ్మెల్యే వాహనదారులకు సూచించాడు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి, కంగ్టి సీఐ వెంకటరెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి గారు, నారాయణఖేల్ ఎమ్మార్వో, వివిధ ఉన్నదా అధికారులు మరియు నియోజకవర్గంలోని సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ యంత్రాంగం విద్యార్థిని విద్యార్థులు ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిట్ విచారణకు వ్యతిరేకంగా కేటీఆర్‌కు మద్దతు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర?స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పై నమోదైన ఫోన్ ట్యాపింగ్ అక్రమ కేసులో సిట్ విచారణకు నిరసన వ్యక్తం చేస్తూ మద్దతు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిఆర?స్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కేటీఆర్?కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ విచారణ రాజకీయ ప్రేరేపితమైందని ఆరోపిస్తూ, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**అక్షర విజేత :** నారాయణఖేడ్ నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో ఈరోజు భారతదేశ స్వతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 189వ జయంతి కల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

నేతాజీ సుభాష్ చంద్రబోస గారు దేశం కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివని వారి ఆదర్శాలను అనుసరించి దేశా సేవలో అంగీకరించాలి మా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించేలా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు బాచేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, మరియు ఉప సర్పంచ్, తదితర ముఖ్య నాయకులు బాచేపల్లి గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల బాలికల -1 యందు ఐదవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమైన సందర్భంగా గురువారశీ ఉదయం 11 గంటల సమయంలో బెల్లంపల్లి మైనార్టీ పాఠశాల కళాశాల యందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసరి రాజేందర్ ఆర్.ఎల్.సి. కొమరం భీమ్ మంచిర్యాల జిల్లా దాసరి అరుణ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బెల్లంపల్లి,షేక్ ఆస్మా ఎక్స్ కౌన్సిలర్ రిజ్వాన్ అకాడమిక్ కోఆర్డినేటర్, బెల్లంపల్లి ఇమాములు మైనార్టీ లీడర్లు, తల్లిదండ్రులు పాఠశాల మరియు కళాశాల సిబ్బంది సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ యం.డి. నీలు మాట్లాడుతూ పాఠశాల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో నాణ్యమైన విద్య పోషకాహారంతో పాటు నిరంతర పర్యవేక్షణలో విద్యాబోధన అందిస్తున్నామన్నారు ఈ విధంగా తెలిపారు. దరఖాస్తుల వివరాల కోసం ఈ నెంబర్ 7995057889 సంప్రదించగలరని అన్నారు

## నర్సింగ్ విద్యార్థినికి చేయూత



**అక్షర విజేత ఖమ్మం:** నిరుపేద విద్యార్థిని ఉన్నతవిద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది.భారత స్వాతంత్రోద్యమ కాలంలో యువతకు స్ఫూర్తిగానిలిచిన నేతాజీ సుభాష్చంద్రబోస్ జయంతి సందర్భముగా నిరుపేద విద్యార్థిని ఉన్నత విద్యకు అండగా నిలిచిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. వైరా మండలం అష్ణగుర్తికి చెందిన కొమ్మోజిఏసోబు, బాలకుమారి దంపతుల కుమార్తె అయిన కవిత నర్సింగ్ చదువుకు చేయూతకై అభ్యర్థించగా, పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్టండగానిలిచింది. ఖమ్మం నగరానికి చెందిన మచ్చా కోటేశ్వరమ్మ ఆర్థిక సహకారంతో కృషిభవన్లో జరిగిన కార్యక్రమంలో ఇరవైవేల రూపాయల చెక్కు ను ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, దాత కోటేశ్వరమ్మ అందించారు. ఈకార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లా నాయకులు రాయలరవికుమార్, కనపర్తి నాగప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సిహెచ్ విజయలక్ష్మి, మద్దినేని ప్రసాదరావు, బాలకుమారి పాల్గొన్నారు.

## మొగుళ్ల పల్లి మండలనికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రానున్న వ్యవసాయ శాఖ మంత్రి..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 23) :** జయశంకర్ భూపల పల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పాతఇస్సి పేట, చింతలపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల కు 10 కోట్ల వ్యయంతో, గిడ్డంగి సీసీఐ కొనుగోలు కేంద్రాలు , 24 వ,తేదీ, శనివారం రోజున ప్రారంభ మహోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. వస్తున్నారని మొగుళ్ళపల్లి మండల సర్పంచులు, కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు.ఒక ప్రకటనలో తెలిపారు.

## నాగదేవతాలయం లో వసంతపంచమి వేడుకలు





**అక్షర విజేత మామడ:** మండలంలోని ఆయా గ్రామాల్లో వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొన్కల్ గ్రామ గోదావరీ తీర సమీపం లోని నాగదేవతాలయం లో గత ఇరవయ్యేళ్లుగా ప్రతీయేట వసంతపంచమి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సదర్మాట్ నిర్మాణంతో నాగదేవతాలయం ముంపునకు గురికావడం తో ప్రస్తుతం గోదావరి నదీ సమీపాన దూలగుట్ట వద్ద ఏర్పాటు చేసిన బాలాలయం లో ప్రతిష్టించిన దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలుచేసి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయకమిటీ,గ్రామాభివృద్ధి కమిటీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. బ్యారేజి సమీపం లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం పూర్తి కాగానే వచ్చే వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు






**అక్షర విజేత , హైదరాబాద్ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకునీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూనా, పోల్కంపల్లి అశోక్, పరిటాల విజయకుమార్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, వెంకటస్వామి, మురళి, శేషిరేఖ, చంధర్ ముదిరాజ్, చంద్రమోహన్, జయప్రకాశ్, సరస్వతి, గంగాధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ క్లాస్‌రూమ్‌ల ప్రారంభం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్‌లోని మల్లికార్జున్ కాలనీ రోడ్ నం.3లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థుల్లో విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ సహా పలువురు శాస్త్రవేత్తల చిత్రాలతో రూపొందించిన ప్రత్యేక సైన్స్ తరగతి గదులను అవేర్?నెస్ ట్రైనింగ్ సెంటర్?కు చెందిన సయ్యద్ ఖాజా మొయినుద్దీన్ హైమద్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక వైజ్ఞానిక అంశాల్లో దిట్టలు కావాలని, ఉపాధ్యాయులు బోధించే విషయాలను క్రమంగా అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిలను అధిరోహించాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 6, 7, 8, 9 తరగతులకు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పీసర్ల కల్పన, ఆర్ట్ టీచర్ కృష్ణ, సామ్యూల్, ధనలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరద కాలువల పనులు నిలిపివేత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





**అక్షర విజేత:** హన్మకొండ/గీసుకొండ వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరద కాలువలు బలోపేతం చేయడం అనే అత్యంత కీలకమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేయడం దురదృష్టకరమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ పనులకు పరిశ్రమల శాఖ ద్వారా జీఓ నెం.167 ప్రకారం రూ.160.92 కోట్ల పరిపాలనా ఆమోదం ఇచ్చి, టెండర్లు ఆహ్వానించి పనులు కూడా ప్రారంభించారని గుర్తు చేశారు. వర్షాకాలంలో వరద ముంపును నివారించేందుకు అత్యంత అవసరమైన ఈ ప్రాజెక్టు గత రెండు వర్షాకాలాల్లో టెక్స్టైల్ పార్క్ పూర్తిగా మునిగిపోవడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, ఇప్పటికే పరిశ్రమల సిబ్బంది వరదల భయంతో ఆందోళన చెందుతున్నారని, కొత్తగా పరిశ్రమలు రావాలంటే భయపడుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో టీజీఐఐసీ ద్వారా పనులను నిలిపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు అద్దం పడుతోందని మండిపడ్డారు. ఇప్పటివరకు పనులు ఆగిపోయాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. గత ఏడాది గొప్పలకు వెళ్లి, టెండర్ పేరుతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి, ఇప్పుడు ఫండ్స్ లేవని పనులు ఆపేసే ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తున్నారు అని అన్నారు. టెక్స్టైల్ పార్క్‌లో జరిగిన ఈ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు ప్రత్యక్ష ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. పరిశ్రమల భద్రత, వేలాది కార్మికుల ఉపాధి, ప్రాంత అభివృద్ధిని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లుతెరచి, వెంటనే నిధులు విడుదల చేసి, వరద కాలువల బలోపేత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, లేదంటే పరిశ్రమల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.

**యంగ్ వన్ కంపెనీని సందర్శించిన చల్లా ధర్మారెడ్డి..**

కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉన్న యంగ్ వన్ కంపెనీని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యంతో కలిసి పరిశ్రమలో కొనసాగుతున్న ఉత్పత్తి ప్రక్రియలు, కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్కు ఏర్పాటుకోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు,స్థానికులకు ఉపాధి అవకాశాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంగెం,గీసుగొండ మండలాల బిఆర?స్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషనరీ గ్రాహం స్టెయిన్స్ ఇద్దరు కుమారులు ( పిలిఫ్,తిమోతి ) 26 వర్ధంతి

**భారతదేశ చరిత్రలోనే అతి క్రూరమైన హేయ చర్య**

**మరణాన్ని లెక్కచేయ్యని క్రీస్తు ప్రేమ**

**బిషప్ దుర్గం ప్రభాకర్**

**తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్**

**అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి**

**ంవ.జలగం జేమ్స్**

**సూర్యాపేట నియోజకవర్గ**

**పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు**





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** శాంతినగర్ సూర్యాపేట జిల్లా కేంద్రం నందు సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో హత సాక్షి గ్రాహం స్టెయిన్ 26 వ వర్ధంతి నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని పాస్టర్స్ తో కలిసి నివాళులు అర్పించినారు అనంతరం వారు మాట్లాడుతూ నేడు ఆకాశానికి ఒక నక్షత్రం ఎక్కిన రోజనీ భారతదేశంలో ఇది చీకటి రోజు అనీ అభివర్ణించారు గ్రాహం స్టెయిన్ ఆస్ట్రేలియాకు చెందిన గొప్ప మిషనరీ ఆయన1999లో తన ఇద్దరు కుమారులతో సహా ఒడిశాలోని మనోహర్?పూర్?లో దారుణంగా హత్యకు గురయ్యారనీ, జనవరి 23,1999న ఆయన తన కుమారులతో (ఫిలిప్, తిమోతి) కలిసి జీపులో ప్రయాణం చేస్తూ రాత్రి వేల మంచు కురుస్తున్న సమయంలో చలికి జీపు ఆపి నిద్రిస్తుండగా దుండగులు నిప్పు పెట్టి జీపు కాల్చిన సంఘటనలో ముగ్గురు హత్యచేయబడి హతసాక్షి కాబడ్డారని ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందనీ ఆరోజుల్లో కనీసం మనుషులు ముట్టుకోవడానికి అసహ్యించుకునే కుష్టిరోగుల గాయాలు తుడుస్తూ కట్లు కడుతూ 35 సంవత్సరాల పాటు వారికి వైద్యం అందించిన గ్రహం స్టెయిన్స్ మిషనరీని అతని పిల్లలను మతం అనే ఉన్మాదంతో కారులో బంధించి సజీవ దహనం చేసి నేటికి 26 సంవత్సరాలనీ,పేద రోగుల పట్ల మిషనరీ స్టెయిన్స్ చూపిన ప్రేమ ఎంతో ఉన్నతమైనదనీ.ఆయన కుష్ఠ రోగుల మధ్య ఎంతో గొప్పగా సేవా చేసేవరని మన దేశం లో మనుషులు గాయలతో పుండ్లతో ఎంతో బాధపడుతుంటే తన హృదయం పరితపించి వారిని హక్కున చేర్చుకొని గాయాలు కడిగి వారికీ ఉచితంగా మందులు ఇచ్చి బాగుచేస్తే ఓర్వలేక మతోన్మాదులు దాన్ని మత ప్రచారం చేస్తున్నాడనే నెపంతో భయంకరంగా హత్య చేశారని ఆయన భార్య కుటుంబం హత్య చేసిన నరరాక్షసులపై చూపిన క్షమాగుణాన్ని భారతదేశ ప్రజలు ఇప్పటికి గుర్తుంచుకున్నారనీ గ్రాహం స్టెయిన్ మరణం ఒక విషాదకరమైన సంఘటన కానీ ఆయన మానవతా సేవ ఆయన కుటుంబం చూపిన క్షమాగుణం భారతదేశంలో తరతరాలుగా గుర్తుండిపోతాయనీ ఆయన భార్య గ్లాడిస్ స్టెయిన్ చంపిన వారిని క్షమించి యేసు క్రీస్తూ ప్రేమను వెల్లడి పరిచరని, ఆమె సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 2005లో పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమం లో బిషప్ కోక యేసురత్నం, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పాల్వాయి అజయ్, కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# యువతపై పెట్టుబడే దేశప్రగతికి పునాది

(సి.హెచ్.ప్రతాప్)

ఒక దేశం యొక్క రక్షణ మరియు భద్రత అంటే కేవలం సరిహద్దుల వద్ద కాపలా కాయడం లేదా అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోవడం మాత్రమే కాదు; ఆ దేశ ప్రజల సామర్థ్యం, మేధస్సు మరియు నైతికత ఏ స్థాయిలో ఉన్నాయనేదే అసలైన భద్రత. “ముందుగా ప్రజలపై పెట్టుబడి పెట్టండి, అప్పుడే సురక్షితమైన భారతం సాధ్యమవుతుంది” అనే నినాదం నేటి కాలానికి ఎంతో స్ఫూర్తిదాయకం. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మరే దేశానికి లేని ఒక ప్రత్యేకమైన వర ప్రసాదాన్ని కలిగి ఉంది, అదే మన యువశక్తి. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా, మన యువతలోని అపారమైన శక్తిని సరైన దిశలో మళ్లించగలిగితే, భారత్ ఆర్థికంగానే కాకుండా సామాజికంగా, రక్షణ పరంగా కూడా తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది. ఈ యువత కేవలం జనాభా సంఖ్య మాత్రమే కాదు, వారు దేశ భవిష్యత్తును నిర్మించే శిల్పులు. వారి సామర్థ్యాలను పెంచేందుకు చేసే ప్రతి పెట్టుబడిని, దేశ భద్రత కోసం చేసే దీర్ఘకాలిక వ్యూహంగా మనం గుర్తించాలి. యువతలో ఉన్న సృజనాత్మకత మరియు నూతన ఆలోచనలే మన దేశాన్ని ప్రపంచ యవనికపై అగ్రస్థానంలో నిలబెట్టే చోదక శక్తులు. భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉంది. మన దేశ యువతలో అధిక భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు, అందుకే మన ప్రగతి ప్రయాణం పల్లె నుండే మొదలవ్వాలి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా ప్రతి మారుమూల గ్రామానికి చేరాలి. గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతికత, అంతర్జాల పరిజ్ఞానం మరియు వృత్తి విద్యా నైపుణ్యాలను అందించడం ద్వారా మనం అద్భుతాలు సృష్టించవచ్చు. దీని కోసం కొన్ని వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలి. ఉదాహరణకు, ప్రతి గ్రామంలో ‘నైపుణ్య కేంద్రాలు’ ఏర్పాటు చేసి, అక్కడ స్థానిక భాషల్లోనే గణక యంత్రాల నిర్వహణ నుండి కృత్రిమ మేధస్సు వరకు నేర్పించాలి. అలాగే, ‘సంచార శిక్షణ శాలల’ ద్వారా మారుమూల ప్రాంతాల యువతకు అవసరమైన విద్యా వనరులను నేరుగా వారి వద్దకే చేర్చవచ్చు. గ్రామీణ వృత్తులను ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో అనుసంధానించడం వల్ల స్వయం ఉపాధి పెరగడమే కాకుండా, పట్టణాలకు వలసలు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధిని సాధిస్తుంది. స్థానిక సమస్యలకు స్థానిక యువతే పరిష్కారాలు కనుగొనేలా వారిని ప్రోత్సహించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెంది, తద్వారా దేశం దృఢంగా మారుతుంది. దేశ భద్రతలో యువత పాత్రను మరింతగా పెంచడానికి ‘సామాజిక రక్షణ పథకాలు’ వంటి ఆలోచనలు ఎంతో మేలు చేస్తాయి. ప్రతి యువకుడు లేదా యువతి తమ సాధారణ చదువుతో పాటు ఏదో ఒక ముఖ్యమైన రంగంలో అంటే సైబర్ భద్రత, విపత్తు నిర్వహణ లేదా ప్రాథమిక వైద్య చికిత్సలో కనీస శిక్షణ పొంది ఉండాలి. దీనివల్ల దేశంపై ఏదైనా ఆకస్మిక సంక్షోభం వచ్చినప్పుడు సైన్యంతో పాటు కోట్లాది మంది సామాన్య ప్రజలు కూడా ఒక రక్షణ కవచంలా నిలబడగలరు. యువతకు కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, దేశ సేవ కోసం తమ మేధస్సును ఎలా వాడాలో నేర్పించాలి. ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలు కలిసి ‘నైపుణ్య నిధులు’ ప్రవేశపెట్టి, యువత శిక్షణ కోసం తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ, వారు దేశాభివృద్ధిలో చురుకైన భాగస్వాములయ్యేలా చూడాలి. అలాగే, పాఠశాల స్థాయి నుంచే ప్రయోగశాలలు ఏర్పాటు చేసి పిల్లల్లో చిన్నతనం నుండే పరిశోధనా దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి. పెట్టుబడి అంటే కేవలం ధనం మాత్రమే కాదు; అది యువతపై మనం ఉంచే నమ్మకం, కేటాయించే సమయం మరియు చూపే సరైన మార్గనిర్దేశం. యువతలోని సృజనాత్మకతకు పదును పెడితే వారు కేవలం ఉద్యోగులుగానే కాకుండా, వేల మందికి ఉపాధినిచ్చే గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారు. ఒక దేశం ఎప్పుడు అత్యంత సురక్షితంగా ఉంటుందంటే, ఆ దేశ యువత చేతిలో తగిన పని, మెదడులో నిర్మాణాత్మక ఆలోచన, గుండెలో అంకితభావంతో కూడిన దేశభక్తి ఉన్నప్పుడు మాత్రమే. నిరుద్యోగం మరియు నైపుణ్యం లేకపోవడం అనేవి సమాజంలో అసమానతలకు దారితీసి అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమిస్తాయి, అందుకే వారిని విజ్ఞానవంతులుగా, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడమే అత్యుత్తమ రక్షణ వ్యూహం. విద్యావంతుడైన యువకుడు దేశానికి ఒక బలమైన పునాది రాయి వంటివాడు. మన యువతే మన అతిపెద్ద ఆస్తి మరియు బలమైన ఆయుధం. వారి సామర్థ్యంపై మనం పెట్టే ప్రతి రూపాయి, రాబోయే తరాలకు మనం ఇచ్చే అత్యంత సురక్షితమైన మరియు సుసంపన్నమైన వారసత్వం. యువతకు సరైన వేదికను, ప్రోత్సాహాన్ని అందిస్తే, వారు ప్రపంచ పటంలో భారతదేశ గీతను తిరగరాస్తారు. “నైపుణ్యం కలిగిన యువత – సురక్షితమైన భారతం” అనే లక్ష్యంతో మనమందరం ఒకే తాటిపై నడవాలి. మన దేశంలోని ప్రతి పల్లె నుండి ఒక నైపుణ్యవంతుడైన యోధుడు, ఒక సృజనాత్మక మేధావి తయారవ్వాలి. అప్పుడే మనం కలలుగన్న నవభారత నిర్మాణం మరియు విశ్వగురువుగా భారత్ ఆవిర్భావం సాధ్యమవుతుంది. దేశం కోసం సరిహద్దులో పోరాడటమే కాదు, దేశ నిర్మాణం కోసం మన నైపుణ్యాలను ధారబోయడం కూడా గొప్ప దేశభక్తి అని ప్రతి యువతీయువకులు గుర్తించాలి. అప్పుడు భారత్?ను ఆపే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికీ ఉండదు.

# ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వసంత పంచమి పూజలు






**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని సాయి విద్యాలయం ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వసంత పంచమి పండుగను ఎంతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు జంగమాచార్యులు సిర్పూర్ మఠం గురవయ్య జ్ఞాన సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు గావించి వేదమంత్రాల మధ్య కుంకుమ పూజలు చేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీకొండ సంజీవ్ కుమార్ మండలంలోని చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానప్రదాయని చదువుల తల్లి సరస్వతి దేవి చల్లని చూపులు విద్యార్థులు అందరిపై ఉండాలని విద్యా ప్రయాణంలో విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ కుమారి మండల సీనియర్ బిఆరెస్ నాయకులు మన్యం పద్మ ఎమ్మెస్ బీఈడీ కాలేజ్ అధ్యాపకురాలు ఏడువాక సుజాత ఉపాధ్యాయులు శ్రీనివాస్ లిల్లికుట్టి నవ్య మేఘన రాజేశం నర్మదా లక్ష్మి మంజు మహేష్



విలాస్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ గురుకులల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం లోని మైనారిటీ గురుకుల పాఠశాల లో శుక్రవారం ఆన్లైన్ అడ్మిషన్స్ లాంచింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ.... విద్యా సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరంకుగాను 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ఆన్లైన్ అడ్మిషన్స్ స్టార్ట్ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. 5వ తరగతి లో 60 అడ్మిషన్లు మైనారిటీస్, మరియు 20 అడ్మిషన్స్ నాన్ మైనారిటీస్ అనగా(ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి,)లకి కేటాయించడం జరుగుతుంది. మైనారిటీస్ అడ్మిషన్లు మొదటగా అప్లై చేసుకున్న వరుసలో ఇవ్వడం జరుగుతుంది. నాన్ మైనారిటీస్ అడ్మిషన్లు కొరకు లక్కీ డిప్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఇంటర్మీడియట్ లో (ఎంపీసీ ఽ బైపిసి) కోర్సులు ఉన్నట్లు తెలిపారు. ఈ అడ్మిషన్లు (ఎసస్సి) మార్కుల ఆధారంగా కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు.దీనికి అర్హులైన విదార్థులు ఆన్లైన్ ద్వారా ఇంట్లోనుండే ఇవ్వబడిన లింక్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. లేదా స్కూల్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కి వచ్చి వివరాలు ఇచ్చి అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు స్కూల్ లో ఫెసిలిటీస్ మరియు ఎడ్యుకేషన్ చూసి ప్రశంసించడం జరిగింది. తప్పకుండా ఆన్లైన్ అడ్మిషన్ క్యాంపెయిన్ లో తమ వంతు తోడ్పాటు ఉంటుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ కమాల్ అక్తర్ ( ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్) అడ్మిషన్ కమిటీ, హాఫీజ్ అహ్మద్(ఇమామ్) కమ్యూనిటీ లీడర్స్, పేరెంట్ కమిటీ మెంబెర్స్, స్టాఫ్ పాల్గొని ఫ్లెక్సీలు పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ కోరడం జరిగింది. అడ్మిషన్ ఆన్లైన్ లింక్

# గంగాపూర్ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇతర అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు పారిశుద్ధ్య వాహనాల పార్కింగ్ దుకాణ సముదాయాలు భారీ కేడ్లు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు జాతరలో ప్రముఖుల సందర్శన అత్యవసర సేవలు నిమిత్తం అంబులెన్స్, ఇతర పూర్తి ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు

# బాబా సాహెబ్ కృషి ఫలితమే...సామాజిక న్యాయం..! మామడ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**అక్షరవిజేత మామడ:** మండల కేంద్రంలో శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయిది పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ రాందాస్ మాట్లాడుతూ బాబాసాహెబ్ ఇచ్చిన స్వేచ్ఛ భారత రాజ్యాంగం వల్లనే ఈరోజు న్యాయ వ్యవస్థ అందరికీ సమానంగా పనిచేస్తుందని ఆయన కృషితోనే ఎన్నో మంచి పనులు జరిగాయని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటల వెంకటస్వామి,అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్,మాల మహానాడు మామడ మండల అధ్యక్షుడు దేవోల్ల మధుకర్,మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి సురేష్ మామడ గ్రామ మాల సంఘం గౌరవ అధ్యక్షులు అలుగునూరి నరేందర్ అధ్యక్షులు చిలుక సుధాకర్ మామడ గ్రామ సర్పంచ్ పందిరి చంద్రకళ సురేందర్,కొరిటికల్ మాజీ సర్పంచ్ నల్ల లింగారెడ్డి,మామడ మాజీ సర్పంచ్ బాపయ్య,మామడ ఉప సర్పంచ్ ప్రవీణ్, బిఎస? జిల్లా అధ్యక్షులు కొంత మురళి ఎర్రోళ్ల పురుషోత్తం,తలారి రాజన్న మాజీ సర్పంచ్ హనుమ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అంబేద్కర్ వాదులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# బయ్యారం కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయాలి



**అక్షర విజేత :** బయ్యారం బయ్యారంను నియోజకవర్గం చేయాలని విస్తృతస్థాయి సమావేశం కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగింది.నియోజకవర్గ సాధన జేఏసీ కన్వీనర్ బానోతు చందర్ నాయక్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశం సుమారు150మందితో నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు నాయక్ మాట్లాడుతూ గార్ల బయ్యారం గంగారం కొత్తగూడ మండలాలను కలుపుతూ బయ్యారం కేంద్రంలో నియోజకవర్గం ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.సమీప భవిష్యత్తులో పునర్విభజన ద్వారా నూతన నియోజకవర్గాలు ఏర్పాటు కాబోతున్న సందర్భంలో బయ్యారం నియోజకవర్గ ఏర్పాటు ఆవశ్యకత చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు కంబాల ముసలయ్య ఎనుగుల ఐలయ్య నంబూరి మధు తుమ్మల శ్రీనివాస్ మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ మాజీ ఎంపిటిసి సనప సోమేశ్ తోపాటు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు జేఏసీ సాధన కమిటీ సభ్యులు మదినేని గుట్టయ్య ఎండి సుభాన్ బానోతు మోహన్ జి భూక్య రవి నాయక్ తమ్మిశెట్టి రాందాస్ తునికిపాటి నాగేందర్ కొమిరి సాకి కారం భాస్కర్ హలావత్ లాలు కేదాసు సుధాకర్ పిల్లల నరసింహారావు బానోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆర్ వి ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారిని సైతం గడగడలాలిఇచ్చిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అలాంటి మహనీయుని స్మరించుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సభ్యులు, యువకులు, బిసి సంఘం నాయకులు రాజన్ గౌడ్, హరికిషన్, సంగమేశ్వర్ ,నరసింహ చారి , హరికిషన నాగరాజు, మైసయ్య ,కోలపల్లి గురు, ప్రభు ,శ్రీనివాస్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మొగుళ్లపల్లి మండల

విద్యాశాఖ అధికారి లింగాల కుమార స్వామి..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( జనవరి 23) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ మరియు డైరీని మండల మానవ వనరుల కేంద్రం మొగుళ్ళపల్లిలో మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు జోనల్ బాధ్యులు గట్ల శ్రీనివాస్ రెడ్డి, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, డి టి ఎఫ మండల అధ్యక్షులు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ మరియు డి టి ఎఫ్, మండల కార్యదర్శి సురేందర్, ,శ్రీధర్, రమేషమరియు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డిఎ లను మంజూరు చేయాలని, పి ఆర్ సి నీ వెంటనే ప్రకటించాలని పదవి ఆర్ సి విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే మంజూరు చేయించాలని, సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు రావలసిన జిపిఎఫ్ బిల్లులు మరియు మెడికల్ బిల్లులు ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డి టి ఎఫ్ శ్రేణులు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల హెచ్ విభాగ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు నిబద్ధతతో క్రమశిక్షణతో పని చేయాలని విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## మాసాయిపేట మండలం వ్యాప్తంగా ఘనంగా వసంత పంచమి వేడుకలు





**అక్షర విజేత మాసాయిపేట :** మాసాయిపేట మండల కేంద్రంలో సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జరిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు హరిరంజన్ శర్మ పాఠశాల ఆవరణలో గల సరస్వతి దేవికి పూజలు నిర్వహించి అనంతరం అంగన్వాడీలో ఉన్న నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాసాయిపేట పాలక వర్గం, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి పాఠశాల లో ఘనంగా సరస్వతీ పూజ వసంత పంచమి పర్వ దినాన్ని పురస్కరించుకుని యు పి యస్ చెట్లతిమ్మా యిపల్లి పాఠశాల లో సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు నాగరాజు శర్మ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ , బాల్ రాజ్ , అశోక్ , స్వప్నశ్రీ , సుజాత, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్లో మాఘ శుద్ధ పంచమి వేడుకలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని ద్వారక నగర్లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మాఘ శుద్ధ పంచమి సందర్భంగా సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, సరస్వతీ పూజ, హోమం, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులచే చిన్నారులకు నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు, విద్యా సమితి, మాతృ మండలి సభ్యులు, పూర్వ పోషకులు, పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సరస్వతీ దేవి అష్టోత్తర పూజలు, యజ్ఞం, హోమం, చిన్నారుల వేషధారణలు, వర్క్ షాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు

మాజీ జడ్పీటీసీ రామచంద్రం

గణేష్పల్లి చౌరస్తాలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు అని మాజీ జడ్పీటీసీ రామచంద్రం అన్నారు. శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మర్కూక్ మండలం గణేష్?పల్లి చౌరస్తాలో సర్పంచ్ రామరాజు, ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలో మండల సర్పంచ్ ఫోరంల అధ్యక్షుడు,తుమ్మల కనకయ్య ముదిరాజ్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం,సర్పంచ్ రామరాజు,మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహానాయకుడని, ఆయన ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశభక్తి,త్యాగం, క్రమశిక్షణ విలువలను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి అంగడి కిష్టాపూర్ సర్పంచ్ కొండల్ రెడ్డి నరసన్నపేటసర్పంచ్ ,బాలనర్సయ్య,ఉప సర్పంచ్ నర్సింలు,ఉప సర్పంచ్ రామ్ రెడ్డి,చెబర్తి ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరామ్,టీచర్ రామకృష్ణారెడ్డి,నాయకులు తుమ్మ కృష్ణ,బొగ్గుల రామచంద్రం, మల్లేశం,గుడాల శేఖర్,సుధాకర్, పోయిల ఆంజనేయులు, బాలకృష్ణ,యువకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యము సేవించి వాహనాలు నడుపరాదు

తలకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గము యాచారం మండల కేంద్రములో రోడ్డు భద్రత వారోత్సవాల దృష్ట్యా మన యాచారం పోలీస్ శాఖవారి ఆధ్వర్యములో ప్రజలకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ అవగాహనా కల్పించే కార్యక్రమములో భాగంగా తలకు హెల్మెట్ తో కూడిన బైక్ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని తలకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని ప్రారంభించారు. యాచారం కో ఓపెరటివ్ బ్యాంకు నుండి కింద యాచారం బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. తదనంతరము యాచారం బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు అందరూ రోడ్ల పైన వాహనాలు నడిపేటప్పుడు భాద్యతగా వాహనాలు నడపాలని, అందరూ హెల్మెట్ ధరిస్తూ బైక్ నడపలని, మద్యము సేవించి వాహనాలు నడుపరాదని, కార్ నడిపేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని ప్రజలకు హితోపదేశం చేసారు. అందరూ సురక్షతంగా ఇళ్లకు చేరాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. పోలీస్ లకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ప్రజల ప్రాణాలు కాపాడే ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు పోలీస్ శాఖ వారికీ అభినందనలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు నాయకులూ సమాజము పట్ల భాద్యతగా పౌరులు అందరూ చొరవతీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమములో ఇబ్రహీంపట్నం ఏ.సి.పి రాజు, యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, మంచాల సీఐ మధు, ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఈ సి శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రావు, బిల్లకంటి శేఖర్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, డీ.సీ.సీ. అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులూ, యువకులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**అక్షర విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( జనవరి,26) :** మహిళల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ, కాశీంపల్లి లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా, కారల్ మార్క్స్ కాలనీలో హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులకు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తూ, వారి గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. మహిళల సంక్షేమం, సాధికారతే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ పేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గొర్లవీడులో ప్రధాన మంత్రి అనుసుచిత్? జాతి అభ్యుదయ్? యోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే... భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో పీఎం అజయ్(ప్రధాన మంత్రి అనుసుచిత్? జాతి అభ్యుదయ్? యోజన పథకం)ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఎస్సీ రైతులకు వ్యవసాయ భూముల్లో నీటి వనరుల కొరకు బోర్ వెల్ ను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ పథకం కింద నియోజకవర్గం లో మొత్తం 19 బోర్ వెల్ లను వేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.59,50,000 విలువైన చేనేత రుణ మాఫీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే... మంజూరునగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణమాఫీ కింద రూ.59,50,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేనేత రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని, కార్మికుల జీవనోపాధి భద్రత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రుణభారం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు రుణమాఫీ ఒక పెద్ద ఊరటగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా చేనేత కార్మికుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి

గరిడేపల్లి ఎస్సై నరేష్




**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని గరిడేపల్లి ఎస్సై నరేష్ సూచించారు. రోడ్డు భద్రత ఉత్సవాల పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత మహా ఉద్యమంలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు.

**ముఖ్య అంశాలు:**

**రక్షణ కవచం హెల్మెట్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నుంచి ప్రాణాపాయం తప్పుతుందని వివరించారు.

**సీటు బెల్ట్ తప్పనిసరి:** ఫోర్ వీలర్ వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని కోరారు.

**మద్యం తాగి నడిపితే చర్యలు:** మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లైసెన్స్ ఉండాల్సిందే వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్తో పాటు వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి కుటుంబాలను రోడ్డున పడేయవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు

# కేకేసీ కమిటీ రద్దు అవస్తవం






**అక్షర విజేత ఖమ్మం :** ఇటీవల కెకెసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ను తొలగిస్తున్నట్లు వచ్చిన ప్రకటనలో వాస్తవం లేదని కెకెసి రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ తెలిపారు. ఖమ్మం నగరంలో జరిగిన కెకెసి ముఖ్యనాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రుద్రాక్ష మల్లేష్ మాట్లాడుతూ కావాలనే కొంతమంది వేరే యూనియన్ కి చెందిన కెకెసి యూనియన్ వ్యతురేకులు సంస్థ అభివృధిని చూడలేక రాష్ట్ర చైర్మన్ పేరుతో గ్రూపులో మెసేజ్ లు పెట్టి పేపర్ లో తప్పుడు వార్తలు రాపించారని అట్టి విషయం పై కెకెసి రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాల మేరకు రాష్ట్ర బృందం ఈ రోజు ఖమ్మం వచ్చి కెకెసి లో జరిగే పరిణామాలు చర్చించడం జరిగిందని అట్టి విషయాలను రాష్ట్ర చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళాం అని అన్నారు అనంతరం నూతన మండల అధ్యక్షులను, అనుబంధ సంఘాల అధ్యక్షులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కెకెసి ప్రవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం శ్రీనివాస్, ఆటో యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు యండి ఫరూక్ కేకేసి జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిద్దెల నగేష్ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డు సైదులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గయాజ్ పాష జిల్లా ఉపాధ్యక్షులు డి మార్ట్ జానీ ఆటో యూనియన్ నగర అధ్యక్షులు బి సతీష్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట నాయుడు నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ రాజు నాయకులు వీర గౌడ్ వేణు కిషోర్ నరేందర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కెరటం నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

మర్కూక్ మండల ఎస్సై ఓ.దామోదర్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో తెలంగాణ కెరటం 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను గురువారం నాడు మర్కూక్ మండల ఎస్సై ఓ.దామోదర్ గణేష్ పల్లి సర్పంచ్ రామ రాజు,మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు తో కలసి ఘనంగా ఆవిష్కరించారు. వారు తెలంగాణ కెరటం బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ పల్లి మాజీ ఉప సర్పంచ్ మహేష్,యువకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన గుండె శస్త్రచికిత్స




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్? మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన గుండె శస్త్రచికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్డియో థొరాసిక్ సర్జన్ డా. రాకేష్ మాట్లాడుతూ 24 సంవత్సరాల వయస్సు గల ఒక అబ్బాయికి గుండెలో ఉన్న లోపమైన అట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ ను సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా, మినిమల్ ఇన్వేసివ్ పద్ధతిలో చికిత్స చేశామన్నారుఈ అత్యాధునిక శస్త్రచికిత్సను కార్డియోథొరాసిక్ సర్జన్ డా. రాకేష్ నేతృత్వంలో వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విధానం ద్వారా రోగికి తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఇలాంటి శస్త్రచికిత్స నిజామాబాద్ లో మొట్ట మొదటి సారిగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అనస్తీషియా లజిస్ట్ డా. వను మాట్లాడుతూ"ఓపెన్ హార్ట్ లేకుండా నిర్వహించే మినిమల్ ఇన్వేసివ్ గుండె శస్త్రచికిత్సల్లో అనస్తీషియా అత్యంత కీలకమన్నారు. రోగి భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి, ఆధునిక అనస్తీషియా విధానాలతో శస్త్రచికిత్సను సజావుగా పూర్తి చేశామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఈ తరహా ఓపెన్ హార్ట్ లేకుండా అట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ సర్జరీ మొట్టమొదటిసారిగా మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించబడడం విశేషం అని సెంటర్ హెడ్ స్వామి అన్నారు. ఇలాంటి సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎస్ యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

# మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల ప్రాంగణం









చిలకలూరిపేట

## ఎడ్లు నడిచే దారులు... నాగలి గీతలు నాగరికతకు మార్గరేఖలు : కేంద్రమంత్రి పెమ్మసాని

## కూటమి ప్రభుత్వం నిత్యం రైతుక్షేమం గురించే ఆలోచిస్తుంది : మంత్రి ఆనం

**చిలకలూరిపేట అక్షర విజేత :** పల్నాడు ప్రాంతం నీతి, నిజాయితీలకు మారుపేరు: పెమ్మసాని ఐటీ, విద్యాశాఖల్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు, అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని సమన్వం చేసుకుంటూ దేశం గర్వించే నాయకుడిగా లోకేశ్ ఎదుగుతున్నారు : పెమ్మసాని

ప్రత్తిపాటి, ధూళిపాళ్ల, ఆలపాటి వంటి నాయకులు భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తూ, ఒంగోలు జాతిని కాపాడుతున్నారు: పెమ్మసాని పశుసంపద పరిరక్షణలో భాగమే ఎడ్ల పందేలు : మంత్రి ఆనం

ఎడ్ల పోటీలంటే రైతుల పోటీలే.. వారి ఆనందమే పోటీల ముఖ్య లక్ష్యం : ఆనం

గత ప్రభుత్వం ధాన్యం బకాయిలు 6నెలలకు చెల్లిస్తే, చంద్రబాబు ప్రభుత్వం కేవలం ఒక్కరోజులోనే చెల్లిస్తోంది : ఆనం

ప్రత్తిపాటి స్ఫూర్తితో త్వరలోనే మా నియోజకవర్గంలోనూ భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తాం : భాష్యం ప్రవీణ్

ప్రత్తిపాటే మాకు మార్గదర్శిగా వ్యవహరించి, ఆ పోటీలను కూడా విజయవంతం చేయాలి : ప్రవీణ్

**లోకేశ్ దేశం గర్వించేలా ఎదుగుతున్నారు : కేంద్రమంత్రి పెమ్మసాని**

మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో భారీస్థాయిలో జరుగుతున్న ఎడ్ల పందేల పండుగతో పాటు.. నేడు మరో ప్రత్యేకత ఉందని, పుట్టుకతోనే గోల్డెన్ స్పూన్ తో పుట్టినప్పటికీ, తన తాతయ్య, తండ్రి ముఖ్యమంత్రులు అయినప్పటికీ ప్రజలు, రాష్ట్రం కోసం యువనేత మంత్రి నారాలోకేశ్ పడుతున్న కష్టం అంతా ఇంతా కాదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఐటీ విద్యాశాఖల్ని మంత్రి లోకేశ్ అద్భుతంగా నిర్వహిస్తూనే, అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ లోకేశ్ దేశం గర్వించే స్థాయిలో ఎదుగుతున్నారని, వారికి ప్రజల అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని పెమ్మసాని ఆకాంక్షించారు. యువనాయకుడు లోకేశ్ జీవితంలో మరిన్ని ఉన్నతపదవుల్లో రాణించాలని కోరుకుంటూ, వారికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్టు పెమ్మసాని తెలిపారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా చివరి రోజు పోటీలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ కుర్రా అప్పారావులు హాజరయ్యారు. పోటీలకు విచ్చేసిన అతిథుల్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎడ్ల పందేల మరియు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా శాలువాలు, మొమెంటోలతో సత్కరించారు. సన్మాన అనంతరం పెమ్మసాని, ఆనం, ప్రత్తిపాటి, ప్రవీణ్ లు సంయుక్తంగా ఎడ్ల పందేల విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందచేశారు. అనంతరం గ్రౌండ్ లోకి వెళ్లి ఎడ్ల యజమానులు, పోటీల నిర్వాహకులతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక టీడీపీనేతలు, పార్టీ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసిన కేక్ లను అతిథులు కట్ చేసి, పార్టీ శ్రేణులకు కేక్ తినిపించారు. ఐ-టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని, మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే ప్రవీణ్ లు ప్రారంభించారు. చివరిగా కేంద్రమంత్రి పెమ్మసాని, దేవాదాయ శాఖ మంత్రి ఆనం, మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లు రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**పల్నాడు ప్రాంతం నీతి, నిజాయితీలకు మారుపేరు : పెమ్మసాని**

తాను పుట్టి పెరిగిన ప్రాంతమైన పల్నాడు నీతి నిజాయితీలకు మారుపేరని, తాను ఇక్కడ పోటీ చేయాలనుకుంటే దేవుడు గుంటూరుకు పంపాడని, ఈ ప్రాంతంపై విపరీతమైన అభిమానం ఉందని చంద్రశేఖర్ తెలిపారు. జాతీయస్థాయి ఒంగోలు జాతి బలప్రదర్శనకు నన్ను ఆహ్వానించిన ప్రత్తిపాటికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు.

**ఎడ్లు నడిచే దారులు... నాగలి గీతలు నాగరికతకు మార్గరేఖలు**

ఎడ్లు అనేవి శక్తికి, సహనానికి, విశ్వాసానికి మారుపేరని, వాటిని చూస్తుంటే అందం, రాజసం, పౌరుషం గుర్తుకొస్తాయని, పూర్వం నుంచి నేటివరకు ఎడ్లతో రైతుల బంధం విడీయరానిదని పెమ్మసాని చెప్పారు. ఎడ్లు నడిచిన దారి. నాగలి గీత నాగరికతకు మార్గరేఖలు అని ఆయన చెప్పారు. కాలక్రమేణా వాటి పోషణ చాలా ఖర్చుతో కూడుకున్నదని, రాష్ట్రంలో బాగా బలమైన ఒంగోలు జాతి ఎడ్లు 1000 మాత్రమే ఉన్నాయని పెమ్మసాని చెప్పారు. ఎడ్ల పోషకులు సాంబశివరావుతో మాట్లాడానని, ఆయన తనకున్న 8 ఎడ్లను పోషించడానికి దాదాపు కోటిరూపాయల వరకు ఖర్చు అవుతోందని చెప్పారని పెమ్మసాని తెలిపారు. ఎడ్ల సంఖ్య తగ్గిపోవడం బాధాకరం. ప్రమాదకరమని, వీటి పోషణ.. ప్రభుత్వ సాయం అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు మా పార్లమెంట్లో ధూళిపాళ్ల నరేంద్ర, ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు ఎడ్ల పందేలు నిర్వహిస్తూ వాటిని కాపాడుతున్నారన్నారు. పశువుల్ని పశువులుగా చూడకుండా, కుటుంబసభ్యులుగా.. వ్యవసాయ భాగస్వాములుగా, రైతు జీవన సహచరులుగా చూడాలని ఆయన సూచించారు. ఎడ్ల పందేలకు విచ్చేసిన వారందరికీ అభినందనలు తెలియచేస్తున్నన్నట్టు పెమ్మసాని తెలిపారు.

**పార్లమెంట్లో అడుగుపెట్టక ముందే పెమ్మసాని తానేంటో నిరూపించుకున్నారు : ప్రత్తిపాటి**

రాష్ట్రం నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలనుంచి కూడా ఎడ్ల పందేలు చూడటానికి ప్రజలు, రైతులు భారీసంఖ్యలో తరలివచ్చారని, నేడు యువనేత, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినం కూడా కావడం సంతోషించాల్సిన విషయమని, రెండు వేడులకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలు విచ్చేశారని మాజీమంత్రి ప్రత్తిపాటి చెప్పారు. మనదేశ చరిత్రలో గర్వంగా చెప్పుకునే నాయకుల్లో పెమ్మసాని ఒకరని, ఒంటిచేత్తో ఎవరూ సాధించలేని ఖ్యాతిని ఆయన సాధించారని, ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారని ప్రత్తిపాటి కొనియాడారు. ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు మెచ్చేలా తనకు అప్పగించిన బాధ్యతల్ని పెమ్మసాని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పార్లమెంట్ లో అడుగుపెట్టకముందే పెమ్మసాని తానేంటో నిరూపించుకున్నాడన్నారు.

**పశుసంపద పరిరక్షణలో ఎడ్ల పందేలు భాగమే లి : లిఆనం రామనారాయణ రెడ్డి (దేవాదాయ శాఖ మంత్రి)**

మనదేశంలో రైతు సంప్రదాయబద్ధంగా నిర్వహించే కార్యక్రమాల్లో అతి ప్రధానమైనది ఎడ్ల పందేలని, పూర్వీకుల నుంచి సంక్రమించిన పశుసంపద పరిరక్షణ నుంచే ఈ పోటీలు పుట్టాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. కాలానుగుణంగా వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగి, ఎడ్ల పెంపకం తగ్గిపోయినప్పటికీ, ఒంగోలు జాతి గిత్తల పోషణను ప్రత్యేకత, పరువు, చరిత్ర కోసం పెంచేవారు ఉన్నారని ఆయన చెప్పారు. ఎడ్ల పందేలు రైతుల ప్రదర్శనగానే చూడాలని, పశుసంపదను కాపాడుకునేందుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి చెప్పారు. కష్టనష్టాలు ఉన్నప్పటికీ రైతులు పశుపోషణను విస్మరించరన్నారు.

రైతులకు రక్షణగా నిలిచే ప్రభుత్వం అధికారంలో ఉందని, రైతులెవరూ దిగులు పడాల్సిన పనిలేదని ఆనం తెలిపారు. కూటమిప్రభుత్వం నిత్యం రైతులు గురించే ఆలోచిస్తోందని, వారికి ఎలా మేలు చేయాలనే దానిపైనే చర్చిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. గతంలో ధాన్యం అమ్మిన రైతులకు 3 నుంచి 6 నెలలకు బకాయిలు చెల్లించిన ప్రభుత్వాన్ని చూశామని, ఇప్పుడున్న చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కేవలం ఒక్కరోజులోనే డబ్బు చెల్లిస్తోందన్నారు. కేంద్రమంత్రిగా పెమ్మసాని పనితీరు, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడుతోందన్నారు. ఎడ్ల పందేలకు రావాలంటూ, సోదరుడు ప్రత్తిపాటి రోజూ ఫోటోలు పంపించేవారని, అవిచూసే కొద్దీ నాలో ఇంకా ఆసక్తి ఎక్కువైందని ఆనం చెప్పారు. ఎడ్ల పోషకులకు ప్రభుత్వం అండగా నిలిచే అంశాన్ని తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆనం తెలియచేశారు.

**రాష్ట్ర రాజకీయాల్లో ఆనం చెరగని ముద్ర వేశారు : ప్రత్తిపాటి**

చిలకలూరిపేటలో భారీస్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పందేలకు, కేంద్రమంత్రివ నెల్లూరు జిల్లా రాజకీయాలే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిఅని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సుదీర్ఘకాలం మంత్రిగా కొనసాగిన ఆయన అనుభవం నేడు రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. దేవదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక, రాష్ట్రవ్యాప్తంగా ఆయన అనేక మార్పులు చేపట్టారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సంతోషంగా వారికి దర్శనం కలిగేలా అన్ని ప్రధాన దేవాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిలకలూరిపేటలో జరుగుతున్న ఎడ్ల పందేలు చూశాక..చాలా మంది నాయకులు, మంత్రులు తమ తమ నియోజకవర్గాల్లో కూడా భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహించే ఆలోచన చేయడం రాష్ట్ర రైతాంగానికి శుభసూచకమని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రత్తిపాటి స్ఫూర్తితో త్వరలోనే మా నియోజకవర్గంలోనూ ఎడ్లపందేలు నిర్వహిస్తాం : భాష్యం ప్రవీణ్**

నారా లోకేశ్ జన్మదినాన జాతీయస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహించాలన్న మాజీమంత్రి, సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు ఆలోచన చాలా కొత్తగా ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి నాడు ప్రత్తిపాటి నాయకత్వంలో ప్రారంభించిన జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు యువనేత లోకేశ్ జన్మదినం నాటికి కనీవినీ ఎరుగని విధంగా జరుగడం, ప్రజలు భారీసంఖ్యలో తరలిరావడం చూస్తుంటే ఏదోజాతరకు వచ్చామా అన్న అనుభూతి కలుగుతోందని ప్రవీణ్ చెప్పారు. పంటలు చేతికి అందే సంక్రాంతి పండుగ నాటికి రైతులు సరదాగా ఇలాంటి పందేలు చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఉంటారని ఆయన చెప్పారు. పశుసంపద తెలుగు రైతు కుటుంబాల్లో ఒక భాగమని, వాటిని రైతులు, వారి కుటుంబసభ్యులు ఆప్యాయంగా చూసుకుంటారన్నారు. మండుటెండల్లో కూడా పోటీలు తిలకించడానికి ప్రజలు, రైతులు ఈస్థాయిలో రావడం చూస్తుంటే సంతోషంగా ఉందన్న ప్రవీణ్, ప్రత్తిపాటి స్ఫూర్తితో త్వరలోనే మా నియోజకవర్గంలోనూ భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తామని సభాముఖంగా ప్రకటించారు. మేం నిర్వహించే పందేలకు ప్రత్తిపాటి మార్గదర్శకులుగా వ్యవహరించి, వాటిని ఇంతకంటే బాగా విజయవంతం చేయాలని ప్రవీణ్ కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇంకా లేదు ఎమ్మెల్సీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఇంకా అధికారికంగా ప్రకటించలేదని ఎమ్మెల్సీ దండే విఠల్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి, ప్రభుత్వ సలహాదారు శ్రీ సుదర్శన్ రెడ్డి త్వరలోనే ఆశావహులతో సమావేశమై ప్రజాభిప్రాయం మేరకు అభ్యర్థులను ఖరారు చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరూ స్వయంగా అభ్యర్థులమని ప్రకటించుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ ఆశావహులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పనిచేయాలని సూచించారు.

# మేడారం సమ్మక్క సారక్కలను దర్శించుకున్న కోనేరు కృష్ణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** మాజీ జెడ్పి ఛైర్మెన్ కోనేరు కృష్ణారావు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడారం జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక వేడుక అని, సమ్మక్క-సారక్కల ఆశీస్సులతో సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అమ్మవార్ల దర్శనంతో ఆధ్యాత్మిక ప్రశాంతత లభించిందని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం..




**అక్షరవిజేత మామడ:** వసంత పంచమి పండగ సందర్భాన్ని పురస్కరించుకుని మండలం లోని పొన్కల్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. సర్పంచ్ చిట్యాల లక్ష్మిరాజారెడ్డి,ఉపసర్పంచ్ పార్పెల్లి రాజారెడ్డి లు కార్యక్రమం లో పాల్గొని చిన్నారులకు ఓనమాలు దిద్దించారు.వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలే పిల్లలకు అక్షరాలు నేర్పే తొలి బడి అని, ఇక్కడే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారం పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు తదితరులున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ లను అంగన్వాడీ సిబ్బంది సన్మానించారు.

# నేతాజీ పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదాయకం



**అక్షరా విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడులో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అని నినదించి, బ్రిటిష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన వీర యోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని పలువురు నాయకులు కొనియాడారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు పాల్గొని, నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన పోరాట పటిమతో, దేశభక్తిని రగిలించిన గొప్ప నాయకుడు నేతాజీ అని పేర్కొన్నారు. నేతాజీ ఆశయాలను స్మరించుకోవడం నేటి యువతకు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామ్ మధు, రణపంగా శ్రవణ్, నకిరేకంటి రమేష్, తక్కెళ్ల నాగార్జున, నందిపాటి ఇసాక్, పోలంపల్లి అంజి, గద్దల నిత్యానందం, రామ్ సంపత్, కార్తీక్, సైదులు, శివ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ టాలెంట్ స్కూల్ లో ఘనంగా విడుదలైన ఆదిత్యం లఘు చిత్రం



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్మితమైన లఘు చిత్రం ఆదిత్యం అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆ స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిత్ర బృందాన్ని అభినందించి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిత్యం చిత్రానికి మొత్తం 44 అంతర్జాతీయ అవార్డులు దక్కడం చాలా ఆనందంగా ఉందని, చిత్ర బృందాన్ని అభినందించారు.ఈ చిత్రంలోని పాటను తమ స్కూల్ పూర్వ విద్యార్థి ఉదయ్ కిరణ్ ఎస్వీ రచించగా ఇది చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అన్నారు.విద్యా సంస్థ స్థాయి నుంచి అంతర్జాతీయ వేదిక వరకు చేరిన ఈ విజయం సూర్యాపేట జిల్లాకు గర్వకారణమని తెలిపారు. ఆదిత్యం లఘు చిత్రం ఎంవైఆర్ మ్యూజిక్ అండ్ మూవీస్ యూట్యూబ్ ఛానెల్?లో వీక్షించవచ్చని అన్నారు.ఈ లఘు చిత్రానికి పాషా, అనిల్ రెడ్డి దర్శకత్వం వహించగా, బాహుబలి ఫేమ్ రాయల హరిశ్చంద్ర ముఖ్య పాత్రలో నటించారు. విడుదలకు ముందే పలు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ఆదిత్యం అవార్డుల వర్షం కురిపించింది.నటీనటులు ఇర్ఫాన్, సాయి, బాలమణి, రాజు, ప్రవీణ్, గంగాధర్, ఆరోహి తమ పాత్రలకు జీవం పోశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సినీ దర్శకులు రాకేష్ రెడ్డి, సింగర్ ఝాన్సీ, జనార్దన్ రెడ్డి, మురళి, ఉపేందర్, గోపినాథ్, మల్హార్ పాల్గొన్నారు.

# మేరు సంఘం జిల్లా నగర కమిటీ ప్రమాణ స్వీకారం

పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మేరు సంఘం సామాజిక సేవ, ఐక్యత, అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తోందని ప్రజల మధ్య సమన్వయం పెంచుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశంసించారు. మేరు సంఘం జిల్లా, నగర నూతన కమిటీ సభ్యులతో శుక్రవారం నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు సంఘం భవనంలో ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సంఘాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సంఘం భవిష్యత్తులో మరింత బలోపేతమై, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు మాట్లాడుతూ నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాల్లో మున్సిపాల్ ఎన్నికల్లో మేరు కుల సంఘంలోని యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు వెన్ను దేవానంద్, నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా, నగర, అనుబంధ సంస్థల నాయకులు, ఆలయ కమిటీ, టైలర్ కమిటీ సభ్యులు, సీనియర్ సభ్యులు, యువజన విభాగ ప్రతినిధులు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హరి హర క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వసంత పంచమి సందర్భంగా భక్తులకు, ప్రజలకు సరస్వతి దేవి మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం ఎంఎల్?ఏ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఆలయం పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తరువాత జక్రానపల్లి మండలం పడ్కల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని, ఆలయ పవర్ ట్రాన్స్?ఫర్ సమస్య త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్ గెలుపుకు అభినందనలు తెలిపారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయవంతం చేయాలని కోరారు.తదుపరి జక్రాన్పల్లి మండలం నారాయణపేట గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్మన్ ముప్పు గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు భాస్కరరెడ్డి, మాజీ ఐసిడీఎంఎస్ ఛైర్మన్ సాయిరెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, ధర్మారం సర్పంచ్ వాసు బాబు, పడ్కల్ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్, మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, నారాయణపేట సర్పంచ్ ముత్యంరెడ్డి, డిచిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాధర్, జక్రానపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శాఖ అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భేటీ బచావో- భేటీ పడావో

కొడపాకలో ఘనంగా బేటీ జన్మోత్సవ కార్యక్రం







**అక్షరవిజేత,పాపన్నపేట :** బేటి బచావో- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట మండలం కోడుపాక గ్రామంలో గురువారం భేటీ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ప్రాజెక్ట్ అధికారి వెంకట రమణ హాజరై భేటీ బచావో- బేటి పడావో- బేటి జన్మదినోత్సవ కార్యక్రమం వివరాలను వెల్లడించారు. ఆడపిల్లల జననాలను పెంచాలని, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరించారు. ఆడపిల్లలను చదివిద్దాం- ఆడపిల్లలను బ్రతికిద్దామని పిలుపునిచ్చారు. పాలు ఇచ్చే తల్లులకు వారు తీసుకోవాల్సిన ఆహారం గురించి, పిల్లలకు ఇచ్చే నెలవారి టీకాల గురించి, బాల్య వివాహాల గురించి క్లుప్తంగా వివరించి అవగాహన కల్పించారు. మూడు నెలల పిల్లలకు తల్లులకు కొత్తబట్టలను పెట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు - మంజల, శ్రీదేవి, నాగరాణీ, అంగన్ వాడి కార్యకర్తలు పద్మ, గంగమని,, పరమేశ్వరి, సుమలత, అప్సరిబేగం, శాంత, సునిత, ఆశ వర్కర్లు, పెద్దలు ఉప సర్పంచ్ పోచయ్య, వార్డుమెంబర్స్ - పి యదగిరి, రాజు, నీరజ, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రముఖ సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు,సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త. శుక్రవారం సిరి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గ్రామాలలో నిత్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్తల రూపంలో ప్రచురిస్తూ పీడిత ప్రజల గొంతుకగా సిరి దిన పత్రిక నిలుస్తుందని,శివంపేటలోఆయనకార్యాలయంలో శివ్వంపేట సిరి రిపోర్టర్ బాలు నాయక్ తో కలిసి సిరి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూప్రతి నిత్యం పీడిత ప్రజల పక్షాన ప్రత్యేక కథనాలు రాస్తూ సిరిదిన పత్రిక కు తనవంతు కృషిగా సమాజంలో ప్రజల పక్షాన క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూనే, నిజాలను నిర్భయంగా రాస్తూ, పేదల కష్టాలను కళ్లకు కట్టినట్టు వార్తలు రాస్తూ, అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో సిరి దినపత్రిక ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాబోయే రోజులలో కూడ సిరి దినపత్రికలో ప్రజా అవసరాలపై మరిన్ని కథనాలు రాస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సిరిముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఈసు గారి మల్లేష్ మాజీ ఉప సర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్ , గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య , వార్డు సభ్యులు ఎస్,నరేష్. కోవూరీ యాదగిరి, మెయ్యడి ముత్యాలు,మాజీ వార్డు సభ్యులు సింహం, కోవూరి వెంకటేశం, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దొడ్లి అశోక్, బిస్కుంది ఆంజనేయులు, రాజి పేట నాగేష్ తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ కె ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సరస్వతీ పూజలు





**అక్షర విజేత నల్లజర్ల :** వసంత పంచమి సందర్భంగా నల్లజర్ల మండలం. తెలికిచెర్ల ఎస్ కే ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా సరస్వతీ దేవి పూజ మరియు అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శీ మకుర్తి వీర వెంకట సత్యనారాయణ కరస్పాండెంట్ వెంకటలక్ష్మి పద్మావతి, తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా శిశుమందిర్ లో సరస్వతీ మాత పూజ

40 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం



**అక్షర విజేత:హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో వసంత పంచమి సందర్భంగా సరస్వతీ మాత పూజ నిర్వహించారు. అదే విధంగా 40 మంది చిన్నారుల తో అక్షరాభ్యాసం,సరస్వతీ హోమం జరిపించారు. చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో ఆసక్తితో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, ప్రబంధకారిణి అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్, కార్యదర్శి బబ్బుల రవీందర్,సహకార దర్శి పోల్సాని బాపూరావు, కోశాధికారి బొమ్మగాని సతీష్,సభ్యురాలు మాడిశెట్టి హేమలత, ప్రధానా చార్య పాలయమాం శ్రీలత, మాతాజీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షానికికోతకు గురైన వంతెన..బాగుచేసేద్ది ఎప్పుడో...



**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని గంగాయిపల్లి నుండి తుపాకుల పల్లికి వెళ్లే దారిలో వర్షాకాలంలో వర్షానికి నీటి వంతెనలకు చుట్టూ ప్రక్కల పోసిన మట్టి నీటి ప్రవాహం తట్టుకోలేక పూర్తిగా ధ్వంసం అయ్యి కొన్ని నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాదేడే కరువయ్యాడు వంతెనలకు అనుసంధానం చేసి పోసిన మట్టి ధ్వంసం వల్ల పంట పొలాలకు వెళ్లే రైతులకు రాకపోకలకు చాలా ఇబ్బంది కరంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు పట్టించుకోని వంతెనలకు అనుసంధానం చేసి ఉన్న మట్టి నీ పోసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టేలా తల్లి తండ్రులు కృషి చేయాలి









కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి భాను నాయక్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట: విద్యార్థిని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టేలా తల్లి తండ్రులు కృషి చేయాలని జూనియర్ కళాశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భాను నాయక్ అన్నారు.జిల్లా కేంద్రంలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా లక్ష్య సాధన దిశగా విద్యార్థిని, విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.అధ్యాపకులు చదువు బోధించడంతోపాటు క్రమశిక్షణను నేర్పితే తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు, అత్యధిక మార్కులు సాధించేలా, రెగ్యులర్ గా కళాశాలకు వచ్చేలా, మానసిక ప్రవర్తనను పరిశీలించాలని కోరారు.మొబైల్ ఫోన్ చూడటం భవిష్యత్తు అంధకారం అవుతుందని విద్యార్థులకు తెలిపారు.రాబోయే వార్షిక పరీక్షల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యుత్తమ ప్రతిభ ను కనబర్చి అతిధి మార్కులు సాధించి కళాశాల కు తల్లి, తండ్రులకు పేరు తీసుకురావాలని చెప్పారు.కళాలలో ఇటీవల మధ్యాహ్నం భోజనం సౌకర్యాన్ని కల్పించామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ భీమ్ సింగ్ కళాశాలకు విచ్చేసి ప్రస్తుతం ఉన్న అమూల్యమైన సమయాన్ని విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు అయిన ప్రణాళికతో ముందుకు వెళ్ళి మంచి ఫలితాలు సాధించాలని అదేవిధంగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి యోగా, ఎక్సర్సైజ్ చేయాలని మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు, బాలలే రేపటి పౌరులు అని ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని కోరారు.కార్యక్రమంలో సమావేశ పరిశీలకురాలు వినీల ప్రియాంక,అధ్యాపకులు విడిఎస్ ప్రసాద్, వాసు,బసురున్నిస, గురవయ్య, లలిత రమేష్ కృష్ణ వెంకటకృష్ణ నవీన్ కుమార్ రవి కుమార్ లక్ష్మయ్య రమేష్ కుమార్ స్వామి ఎన?స?స్ ప్రోగ్రామ్ అధికారులు చీకూరి కృష్ణ, నవీన్ పేరెంట్స్, విద్యార్థి, విద్యార్థులు, పాల్గొన్నారు

# నూతన పోలీస్ స్టేషన్ లను ప్రారంభించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి











**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను, మాక్లూర్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఐజి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ తో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ నేర రహిత సమాజం సిసి కెమెరాల నిఘా, క్షేత్రస్థాయిలో పెట్రోలింగ్ పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. నూతన భవనాల్లో సిబ్బందికి మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, ఇది వారి పనితీరును మెరుగుపరు స్తుందని అన్నారు.సైబర్ నేరాలు, డ్రగ్స్ విషయంలో ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అమోఘమని, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకే అత్యాధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు శాఖ ఆధునీకరణకు కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని, కంటేశ్వర్ ప్రాంత ప్రజలకు ఈ రూరల్ పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉండాలని, ఈ ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులు మరింత కృషి చేయాలని ఆయన కోరారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయి చైతన్య, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పురపాలక సంఘంపై కాషాయ జెండా ఎగరవేయాలి

బిజెపి ఎన్నికల ఇంచార్జ్ కూరపాటి విజయకుమార్





**అక్షర విజేత: హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని వి.ఎల్ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సమావేశం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించాలని ముఖ్యఅతిథిగా హాజరైన కూరపాటి విజయ్ కుమార్ హుస్నాబాద్ పట్టణ ప్రజలను కోరారు.భారత దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నదని, ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా మోడీ నాయకత్వంలో ఎదుగుతున్నదని, సామాన్య ప్రజల నుండి శాస్త్రవేత్త వరకు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన చేస్తూ దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని, 75 సంవత్సరాల సుదీర్ఘ స్వాతంత్ర చరిత్రలో ఇతర దేశాల ముందు మోకరిల్లిన భారత్ ను తలెత్తుకొని ఆకాశంలో చూసేలా గౌరవాన్ని నిలబెట్టిన నరేంద్ర మోడీ కి ప్రతి పౌరుడు మద్దతు అందించాలని అన్నారు. గ్రామాలు, పట్టణాలు, నగరాలు నేడు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెల్లడానికి కారకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్న మన పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలోపేతం కావాలంటే హుస్నాబాద్ లో బిజెపి అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదని పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యాల గురవుతున్నారని, మెరుగైన పరిపాలన కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులలో బిజెపి కార్యకర్తలు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసి హుస్నాబాద్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.హుస్నాబాద్ పట్టణ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఒకసారి మున్సిపల్ పీఠం అందిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని ప్రజలు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సెన్సార్ బోర్డు సభ్యులు లక్కిరెడ్డి తిరుమల,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోట స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్,సీనియర్ బిజెపి నాయకులు కొత్తపల్లి అశోక్,మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ విద్యాసాగర్, నాయకులు రాయికుంట చందు,తగరం లక్ష్మణ్, తోట సమయ్య,పెందోట భూశంకర్ చారి,ఇల్లందుల తిరుపతి,బుడిగ వెంకటేష్,ఆషాడ శ్రీనివాస్, పోలోజు రవీందర్,భోగ మహేశ్కర్,మల్లం ప్రశాంత్,ఎర్రబెల్లి ప్రశాంత్, వడేపల్లి లక్ష్మయ్య,కొంకటి కిషోర్,నందకుమార్, గౌరవేణి మణెమ్మ,తిరుపతి, దొంతరాబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకే "మన ఇసుక వాహనం" ఆన్లైన్ విధానం





రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇసుక అక్రమ రవాణాకు కళ్ళెం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం "మన ఇసుక వాహనం" ఆన్లైన్ విధానాన్ని అమలులోకి తెస్తోందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మైనింగ్, హౌసింగ్ తదితర శాఖలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం అమలు విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సంకల్పించిందన్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో ఈ విధానాన్ని గురువారం ప్రవేశపెట్టామని, నిజామాబాద్ జిల్లాలో నేడు (శుక్రవారం), కరీంనగర్ లో రేపు (శనివారం) ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని, ఇసుక అవసరం ఉన్న ఇందిరమ్మ లబ్ధిదారులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఇతరులు మొబైల్ లో మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని అవసరం అయిన మేరకు ఇసుక నిల్వల కోసం ఆన్లైన్ పద్ధతిలో బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి, ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా ఇసుకను అందించడం జరుగుతుందని, ఇసుక పక్కదారి పట్టడం వంటివి జరుగవని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి నిర్ణీత రూపంలో ఆదాయం కూడా సక్రమంగా చేకూరుతుందని భవేష్ మిశ్రా తెలిపారు. గత ఏడాది రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వానికి రూ. 738 కోట్ల ఆదాయం సమకూరగా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. వేయి కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలులో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మక అమలు తీరును అధ్యయనం చేసిన మీదట, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయనుందని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం నిజామాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినందున సంబంధిత శాఖల అధికారులు ఈ విధానం విజయవంతంగా అమలయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. తాము అధికారులను ఇబ్బంది పెట్టబోమని, అదే సమయంలో అక్రమాలకు తావిచ్చే అధికారులను ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ కరాఖండీగా తేల్చి చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసిల్దార్లు కార్యస్థానాలలో ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ మేరకు గట్టి పర్యవేక్షణ జరపాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓకు సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, మైనింగ్ ఏ.డీ సంజయ్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర విద్యా ప్రదాత



నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట అక్షర విజేత :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యను అత్యంత కీలకమైన అంశంగా భావించి, అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో చిలకలూరిపేట జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మంత్రి లోకేష్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

**విద్యావ్యవస్థలో నూతన ఒరవడి**

గత కొద్ది కాలంగా లోకేష్ గారు విద్యాశాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మౌలిక సదుపాయాల కల్పన నుంచి డిజిటల్ విద్య వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు పక్క రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూసేలా చేశాయి. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడం. చదువు పూర్తయ్యేలోపే విద్యార్థులకు ఉపాధి దొరికేలా స్కిల్ డెవలప్?మెంట్ ప్రోగ్రామ్స్ అమలు చేయడం.తరగతి గదుల్లో స్మార్ట్ బోర్డులు, టాబ్లెట్ల పంపిణీ ద్వారా విద్యాబోధనను సరళీకృతం చేయడం.

**యువతకు స్ఫూర్తిప్రదాత**

చరణ్ తేజ మాట్లాడుతూ, “లోకేష్ కేవలం మంత్రిగా మాత్రమే కాకుండా, లక్షలాది మంది యువతకు రోల్ మోడల్?గా నిలుస్తున్నారు. ఆయన దార్శనికత వల్లే మన రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే సత్తాను సాధిస్తున్నారు. జనసేన మరియు తెలుగుదేశం పార్టీల కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ఆయన అందిస్తున్న సేవలు అమోఘం,” అని కొనియాడారు.మండలనేని చరణ్ తేజ చిలకలూరిపేట జనసేన కార్యకర్తలు మరియు నాయకుల తరపున లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును వెలిగించే విద్యా దీపాన్ని ఆయన నిరంతరం వెలిగిస్తూనే ఉండాలని వారు కోరుకున్నారు.

## విద్యాప్రదాయని- వాగ్దేవి- సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఏడుపాయల దుర్గాదేవి





శ్రీవసంత పంచమిని సందర్భంగా దర్శించుకున్న వేలాది భక్తజనం

ప్రత్యేక అలంకరణలో వన దుర్గాదేవి – భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**అక్షరవిజేత, పాపన్నపేట :** విద్యకు కళలకు, అధిష్టాన దేవతగా, సకల విద్యాప్రదాయని, జ్ఞాన స్వరూపిణిగా, వాగ్దేవి శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారు దర్శనమిచ్చారు. మాఘ శుక్ల పంచమి పవిత్ర శ్రీ వసంత పంచమి సందర్భంగా శుక్రవారం దుర్గాదేవి అమ్మవారు శ్రీ సరస్వతీ మాత అలంకారంలో వీణ వాయిస్తూ ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. వన దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి విశేషముగా తరలివచ్చిన భక్తులు పవిత్ర మంజీర నదీపాయల్లో పుణ్యస్నానాలను ఆచరించి, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన విశేషాలంకరణ పూజలునిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని శ్రీ వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు ఆర్. శంకర్ శర్మ, పార్థీవ శర్మ, మురళీధర్ చారి వివిధ రకాల పూలు తో శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అత్యంత సుందరంగా అలంకరించారు. సరస్వతీ అమ్మవారి చేతిలో వీణ సంగీతానికి, పుస్తకం వేద విజ్ఞానానికి, అక్షమాల తపస్సుకు చిహ్నం, హంసవాహణం వివేకానికి గుర్తు, ఈ వర్ణన స్వచ్ఛతకు, సృజనాత్మకతకు సంకేతం. జ్ఞాన సరస్వతీ దేవి ఆవిర్భవించిన విశిష్ట దినం శ్రీ పంచమి రోజు అమ్మవారిని వేలాది భక్తులు అమ్మవారిని దర్శించుకుని కటాక్షం పొందారు. మొదటగా ఆలయ గర్భాలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వర్ణంలో అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళికి దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. హైదరాబాద్, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది తమ తమ సేవలు అందించారు.

# పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నా భారత దేశం – నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ.

**అక్షర విజేత ఖమ్మం:** పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం రూపురేఖలు మారుస్తున్నాం

ఎన్నికలు కాదు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ముఖ్యం.

ఇబ్రహీంపట్నం అభివృద్ధికి 200 కోట్ల 45 లక్షల రూపాయలు తీసుకువచ్చాం.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ రూపురేఖలు ఒక పట్నం మాదిరి తయారు చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని మలిశెట్టిగూడ, శేరిగూడ, ఖానాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మలిశెట్టి గూడలో 50 లక్షలతో పలు అభివృద్ధి పనులు, శేరిగూడ లో 80 లక్షలతో పలు అభివృద్ధి పనులు, ఖానాపూర్ లో 1 కోటి 15 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... గత మూడు రోజుల నుండి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 200 కోట్ల 45 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాము, ఎవరో కొంతమంది అక్కడ ఇక్కడ మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల కోసం తెచ్చిండా ఈ డబ్బులు అని అంటున్నట్లు తెలిసింది. సంవత్సరం కాలం నుండి కొట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఇబ్రహీంపట్నం దీపం కింద చీకటి లాగా ఉంది అని చెప్పి అడగగా ముఖ్యమంత్రి అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించి ఇవ్వడం జరిగింది. ఇబ్రహీంపట్నం రూపు రేఖలు మారుస్తాం అని గతంలో చెప్పాను నేడు ఇబ్రహీంపట్నం రూపురేఖలే మారుస్తున్న అని అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి గత 20 సంవత్సరాలలో ఎప్పుడు రానటువంటి డబ్బు ఇబ్రహీంపట్నం అభివృద్ధికి 200 కోట్ల 45 లక్షల రూపాయలు నేడు తీసుకురావడం జరిగిందన్నారు. నేను ముందు అభివృద్ధి కోసమే మాట్లాడుతానని, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ముఖ్యమని, ఎన్నికల రోజే ఎన్నికల గురించి మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంకాల కర్ణాకర్, ఈర్లపల్లి వెంకటరెడ్డి, దొంతరమోని రాజు, ముత్యాల రాజశేఖర్ రావు, పంది శంకరయ్య, నరాల విశాల విద్యాసాగర్, సుబ్బారు మల్లికా పాండు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షిర్డీలో అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏ ఐ ఎస్ జి ఈ ఎఫ్) మహాసభలు

పాల్గొన్న తెలంగాణ టి ఎన్ జి వో స్ నాయకులు





**అక్షర విజేత ఖమ్మం:** మహారాష్ట్రలోని షిర్డీలో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మహాసభలలో తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఈ మహాసభల్లో భాగంగా నిర్వహించిన వర్క్?షాప్?లో లోతైన చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: మారం జగదీశ్వర్: టి ఎన్ జి వో స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మరియు టీజీజాక్ చైర్మన్. కస్తూరి వెంకటేశ్వర్లు: టీనగోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు. ముత్యాల సత్యనారాయణ గౌడ్: టీనగోస్ సెంట్రల్ యూనియన్ కోశాధికారి. గుంటుపల్లి శ్రీనివాసరావు: ఖమ్మం జిల్లా టి ఎన్ జి వో స్ అధ్యక్షులు మరియు టీజీజాక్ జిల్లా చైర్మన్ కొమరగిరి దుర్గాప్రసాద్: టీనగోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు. ఏలూరి హరికృష్ణ కోణార్: జిల్లా జాయింట్ సెక్రెటరీ.

**మహాసభ తీర్మానాలు:**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ, ఉద్యోగుల హక్కులు, మరియు పెండింగ్?లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తీర్మానాలు చేశారు:వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ (యాక్షన్ ప్లాన్) రూపొందించడం. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యోగుల ఆకాంక్షలను జాతీయ వేదికపై వినిపించామని, ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు





**అక్షర విజేత నల్లజర్ల :** తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలో ఉన్న స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ నందు శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యారంభానికి అత్యంత శుభదినంగా భావించే ఈ శ్రీ పంచమి సందర్భంగా చిన్నారులకు విద్యాబీజం వేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ బండారు రమేష్ సాన్నిధ్యంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. సుమారు 30 మంది చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యా జీవనానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంలో అక్షరాభ్యాస కార్యక్రమాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి కృష్ణ ప్రసాద్, నెక్కంటి వెంకటేష్, పమ్మి కోదండరాం, తదితర ప్రముఖులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. చివరిగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి విద్యాలయ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

## బుట్టాయిగూడెం మండలం నాగులాగూడెం,కావడిగుండ్ల లో నాలుగైదు రోజులుగా ముగా జీవలను వేటడుతున్న పెద్ద పులి

పాదముద్రలు సేకరిస్తున్న ఫారెస్ట్ అధికారులు

అడవిలోకి ఎవరు వెళ్ళవద్దు అని సూచిస్తున్నా ఫారెస్ట్ అధికారులు.









**అక్షర విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెం ఏరియాలో నాలుగైదు రోజుల నుంచి తిరుగుతున్న పెద్దపులి ముగా జీవలను వేటడుతూ ప్రజలను భయభ్రాంతులను చేస్తుంది. ఫారెస్ట్ ఆఫీసర్స్ ప్రజలను అప్రమత్తం గా ఉండమని సూచిస్తున్నారు.అటు తెలంగాణ ఇటు ఆంధ్ర సరి హద్దు ప్రాంతలలో తిరుగుతుంది అని గుర్తించిన అధికారులు రాత్రి పూట బయటకు తిరగవద్దని మైక్ లు పెట్టి గ్రామాల్లో ప్రచారం చేపిస్తున్నా అధికారులు.

## మాసాయిపేట మండలంలోని పాఠశాలలకు కాంపౌండ్ గోడలు మరియు టాయిలెట్స్ నిర్మాణం కు నిధులు విడుదల



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లో గల నాలుగు పాఠశాలలకు కాంపౌండ్ గోడల నిర్మాణంకు ఎంజిఎన?ర?జిఎస్ నిధుల కింద ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబడింది అని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మాసాయిపేట మండలంలోని పోతాన్పల్లి జడ్.పి.హెచ్.ఎస్, అచ్చంపేట ఎంపీ యుపిఎస్, పోతాన్పల్లి ఎంపీపీ ఎస్ , నాగసాన్పల్లి ఎంపీ యుపిఎస్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. అదేవిధంగా మండలంలోని ఏడు గ్రామాలకు పోతన శెట్టిపల్లి ఎంపీపీ ఎస్, ఎంపీపీ ఎస్ సాజు తాండ, ఎంపీపీ ఎస్ వెనుక తాండ, ఎంపీపీ ఎస్ పులిగుట్ట తండా, జెడ్పిహెచ?స్ పోతనపల్లి, ఎంపీపీ ఎస్ మాసాయిపేట్, ఏపీపీఎస్ పోతనపల్లి పాఠశాలలకు మల్టీ యూనిట్ టాయిలెట్స్ మంజూరయ్యాయి. 2025 26 సంవత్సరానికి ఎంజిఎన?ర?జిఎస్ మార్గదర్శకాల ప్రకారం పనులు పూర్తి చేయడానికి మరియు పనుల స్థానం సాంకేతిక సాధ్యసాధ్యాలు సంబంధిత గ్రామపంచాయతీ తీర్మానాలు, ద్వారా నిర్ణయించబడిన గ్రామ పంచాయతీకి సంబంధించిన ఈ ప్రాజెక్టును అమలు చేయబడుతుంది అని సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేయడానికి సహకరించిన ఎమ్మెల్యే కి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు చిన్న చౌదరి మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉషోదయ లో ఘనంగా సరస్వతి పూజ





**అక్షర విజేత నల్లజర్ల :** నల్లజర్ల మండలం అనంతపల్లి ఉషోదయ పబ్లిక్ స్కూల్. వండర్ కిడ్స్ నందు వసంత పంచమి పురస్కరించుకుని సరస్వతి దేవి పూజలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాల్లో వేద పండితులు వాసు. పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉషోదయ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఎం ఎస్ చల్లారావు ప్రిన్సిపల్ ఎం లక్ష్మి విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు. సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎం ఎస్ చెల్లారావు మాట్లాడుతూ. విద్యార్థులు సంస్కృతి. సాంప్రదాయాలకు అనుగుణంగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యలో రాణిస్తూ. మానసిక శక్తి. దైవబలం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చిన్నారులు సరస్వతి దేవి అలంకరణలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం: ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం టి.యు.డబ్ల్యూ.జె అధ్యక్షుడు అల్లం నారాయణ



కుత్బుల్లాపూర్ టి.యు.డబ్ల్యూ.జె నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ అస్థిత్వం, సంస్కృతి, స్వభావాన్ని కాపాడుకోవడానికి జర్నలిస్టులంతా మరోసారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సూరారంలోని టిలిప్ హోటల్?లో నిర్వహించిన కుత్బుల్లాపూర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ "హైదరాబాద్ మనది, తెలంగాణ మనది. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల పెత్తనం సాగదని తెలంగాణ సమాజం ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. నాటి తెలంగాణ జాయింట్ ఫోర్స్ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. ఆంధ్రా పార్టీలకు ఇక్కడ పనేంటి? అంటూ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులపై విమర్శలు గుప్పించారు. "మనకు మనదైన సినీ ప్రపంచం ఉంది, మనదైన సంస్కృతి ఉంది. మళ్లీ వచ్చి ఇక్కడ మాపై రుద్దడమేమిటి? తెలంగాణ సమాజం చైతన్యవంతమైనది. ఇక్కడి వనరులు, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాజధాని పేరుతో ఇంకా దాచే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. "మీ బతుకులు మీరు బతకండి మా బతుకులు మేము బతుకుతాం. మీ కవులు, కళాకారులు మీకున్నారు మా కవులు, కళాకారులు మాకున్నారు" అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి తెలంగాణపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని అల్లం నారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ స్వభావం కోల్పోతే మనుగడకే ప్రమాదం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే రాష్ట్ర ఉనికికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. "గతంలో రాజకీయ పార్టీలన్నీ విడివిడిగా ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత మన ఉద్యమానిదే. తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివాజీ, ఐజేయూ కమిటీ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ ఇన్?చార్జ్ బొమ్మ అమరేందర్, జిల్లా అధ్యక్షుడు కోలా వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్ పాల్గొన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షుడు సుధీర్ మాంకాల, సీనియర్ జర్నలిస్టులు ముక్కెర్ల లాలయ్య, లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సురేందర్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షుడు సుగ్రీవుడు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కళ్యాణ్, శోభన్, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలిస్తూ, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి భజన బృందానికి ప్రశంసా పత్రాలు అందజేత




**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో మార్కెట్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చిగురుమామిడి మండలం లోని సుందరగిరి, చిగురుమామిడి, లంబాడిపల్లె,ఇందుర్తి గ్రామాలకు చెందిన కళాకారులు పాల్గొని భజన కీర్తనలు చేశారు అనంతరం వీరికి కార్యక్రమ నిర్వాహకులు ప్రశంస పత్రాలు శాలువాతో సత్కరించి మేమోంటను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ చందబోయిన పరశురాములు,గందే కొమురయ్య,సోన్నాయిల భరత్,శ్రీరామోజు రాములు,శ్రీమూర్తి సమ్మయ్య,చిట్టంపల్లి మురళి,గూళ్ళ కొమురయ్య,నిలిగొండ కిషన్,మల్లం బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# సౌత్ జోన్ లేవల్ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైన బుద్దారం యువకుడు వినోద్



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి ;** సౌత్ జోన్ లేవల్లో జరిగే క్రికెట్ టోర్నమెంట్ కు గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన యువకుడు వినోద్ ఎంపికయ్యాడు. హైద్రాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ లో చదువుతున్న వినోద్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ తరపున ఈ నెల 26 న మైసూర్ లో జరిగే టోర్నీ లో పాల్గొననున్నట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ గోపాల్ తెలిపారు. ఈ టోర్నీలో ఎంపికైన వారిని భవిష్యత్ లో ఇండియా తరపున మరియు ఐపీఎల్ కు తీసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ ఎంపిక పట్ల బుద్దారం గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా శ్రీ వసంతపంచమి వేడుకలు

శ్రీ సరస్వతిమాత జన్మదినోత్సవమే 'వసంత పంచమి'







**అక్షర విజేత రాయికల్ :**!సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి, విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా! శ్లోకాన్ని స్మరిస్తూ నిత్యం పూజిస్తున్న చదువుల తల్లి శ్రీసరస్వతి మాత జన్మదినోత్సవ (వసంత పంచమి) వేడుకలు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలులో వసంత పంచమి వేడుకలను పాఠశాల విద్యార్థుల తో కలిసి పాఠశాల యజమాన్యం సరస్వతిదేవికి అభిషేకం,అర్చన పుష్పాలతోఅష్టోత్తరశతనామావళి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు మాట్లాడుతూ జ్ఞానానికి ఆదిదేవత సరస్వతిదేవి, అమ్మ జ్ఞానస్వరూపిణి, చదువులతల్లి సరస్వతి, ఆ మాతను నిత్యం పూజించడం వలన విశేష ఫలితము కలుగుతుందని, ఈ పర్వదినానికి" శ్రీ పంచమి"అని కూడా అంటారు. సరస్వతిమాత తిరునక్షత్రం(జన్మదినోత్సవం) రోజైన వసంత పంచమి వసంత పంచమి రోజు చిన్నారులకు అక్షభ్యాసం చేయించడానికి శ్రేష్టమైన పర్వదినంగా భక్తులు భావిస్తారు ఈరోజు అమ్మవారిని ఆరాధించడం వలన విద్యాబుద్ధిలే కాదు మేధాశక్తి వృద్ధి చెందుతుందని విద్యార్థులకు, పోషకులకు తెలియజేశారు. పాఠశాల యజమాన్యం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ పుస్తకాలు పెన్నులను సరస్వతిమాత పాదాల చెంత ఉంచి నమస్కరించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రీ సరస్వతి మాత దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువుల రాణించి ఉన్నత శిఖరాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వసంత పంచమి వేడుకల సందర్భంగా సరస్వతి వందనం భక్తి గీతాలు నృత్య ప్రదర్శన చేసి నైపుణ్యాలను చాటుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు శ్రీ సరస్వతి మాత ప్రసాదం పాఠశాల యజమాన్యం అందించింది. ఈ వసంత పంచమి వేడుకలలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి వేణుగోపాలరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు,పోషకులు పాల్గొన్నారు.

# బిఆరస్‌లో చేరిన పోలేపాక ఆంద్రయ్య, పోలేపాక సదయ్య



**అక్షర విజేత: హనుమకొండ/దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్?.లో చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పగతి పాఠశాలలో ఘనంగా శ్రీ పంచమి వేడుకలు







**అక్షరవిజేత,రాయికల్ :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీ పంచమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. విద్య, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమానికి జ్యోతిష్య జ్ఞానరత్న బ్రహ్మశ్రీ మునిగోటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థినీలతో, మాతలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలే శేఖర్ మాట్లాడుతూ, "విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సంస్కారాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం తీర్చిదిద్దాబడాలి. అలాంటి లక్ష్యంతోనే ప్రగతి ఉన్నత పాఠశాల ప్రతి సంవత్సరం శ్రీ పంచమి వేడుకలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో జ్ఞానదీప్తిని వెలిగిస్తోంది. సామూహిక అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. సందర్భంగా నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఎవరైతే కొత్తగా విద్యార్థులు చేరారో వాళ్లకు ఉచిత అడ్మిషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్ ,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ శ్రీ పంచమి వేడుకలు అందరిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# మహాత్మా జ్యోతిభా పూలే బి సి గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపల్ సిహెచ్ చంద్రకళ





**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్రం బి సి సంక్షేమశాఖ మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి సీట్ల భర్తీతో పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల భర్తీ చేయుటకు బి సి, ఎస్సి ఎ ఎస్టీ విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు మహాత్మా జ్యోతిభాపూలే బి సి గురుకుల మహేశ్వరంగేట్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్రకళ,ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతపరీక్ష ఆధారంగా విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన బి సి, ఎస్సి ఎ ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తమ పాఠశాల లో స్వంత భవనంతో పాటు అనుభవజ్ఞులైన ఉపధ్యాయ బృందంచే నాణ్యమైన బోధన, ఆహ్లాదకరమైన పరిసరాలు భోజనశాల, రుచికరమైన పౌష్టికహారం,శుద్ధమైన త్రాగునీటి సదుపాయం, గ్రంథాలయం, క్రీడాస్థలం, సకల సౌఖర్యాలతో వసతిగృహం విద్యార్థులకు డిజిటల్ తరగతులు ప్రభుత్వ మెను ప్రకారం సమతుల్య పౌష్టికాహారం యూనిఫామ్ తో పాటు విద్యార్థుల వ్యక్తిగత అవసరాల నిమిత్తం కాస్మోటిక్ చార్జీలు మరియు నిరంతర సి సి కెమెరాల పర్యవేక్షణతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందే అన్ని సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులాలలో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయగలరని తెలుపుతూ అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఎం జె పి గురుకుల మహేశ్వరం గేట్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్రకళ, తెలిపారు,

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న సంఘ సేవకులు!

పి ఎం జి యువసేన సభ్యులు!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు రుస్తుంపేట సాయి, మానస కొడుకు నామకరణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, స్థానిక గ్రామ సర్పంచ్ రాజీ పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు నామకరణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమం









**అక్షర విజేతబి నల్లజర్ల :** డ్రైవ్ చేసే ప్రతి ఒక్కరు షీట్ బెల్ట్ పెట్టుకోవాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి ఏ విధమైన వాహనం నడపరాదని బైక్పై ముగ్గురు ప్రయాణించరాదని రాంగ్ రూట్లో ప్రయాణం చేస్తే భారీగా ఫైన్లు విధించడమే కాకుండా కేసులు కూడా నమోదు అవుతాయని దేవరపల్లి ఆర్టీవో వెంకటరమణ అన్నారు శుక్రవారం నల్లజర్ల లోని స్థానిక ఏ కే ఆర్ జి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసినజాతీయ రహదారి భద్రత మాసం. రోడ్డు భద్రత ప్రాణ రక్షణ అనే స్లోగంతో గుండుగోలను నుండి దేవరపల్లి కొవ్వూరు వరకు ఎన్ హెచ్ 16. రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నల్లజర్ల ఏకే ఆర్ జి కాలేజ్ విద్యార్థులతో శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన జీవో ప్రకారం పైన ఉదహరించిన నేరాల్లో ఒక సంవత్సరంలో ఐదు కేసులు నమోదైతే సంబంధిత వ్యక్తి లైసెన్స్ మూడు నెలల పాటు సస్పెండ్ లేదా శాశ్వతంగా క్యాన్సిల్ చేసే అధికారం ఆర్టిఓ లకు ఇవ్వబడిందని తెలిపారు సిఐ రాంబాబు మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు మీరు తక్కువ స్పీడులో వెళు తుంటారు వెనుక నుంచి వచ్చేవారు 100 నుండి 120 కిలోమీటర్ల స్పీడు తో వస్తారు అది మీరు గమనించక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని రన్నింగ్ బస్సులు ఎక్కడ దిగడం వంటివి చేసిన ప్రమాదాలు చోటు చేసుకుంటాయి అన్నారు యువత అనవసరపు ప్రయాణాలు మానుకొని చదువుపై శ్రద్ధ పెట్టి బుద్ధిగా చదువుకోవాలని మంచి ఉద్యోగం సంపాదించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి నల్లజర్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు కార్యక్రమంలో హైవే జీఎం కృష్ణారావు ఫార్మసీ ప్రిన్సిపాల్ సాయి రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్-నేతాజీ జయంతి

సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేతలి



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ :** నేడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో వివేక్-నేతాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆట పోటీలకు బహుమతులు అందజేయడంతో పాటు అదేవిధంగ నేతాజీ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏబివిపి నగర అధ్యక్షుడు శివశంకర్ అదేవిధంగా ఉపాధ్యక్షులు నవీన్ ఆకాష్ అదేవిధంగా జుబేర్ మరియు నగర పూర్వ ఏబీవీపీ నాయకులు కుంటిమరి రాము ఉపాధ్యాయులు బన్నేష్ తదితరులు పాల్గొన్నారు..

# పాపన్నపేటలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

నేతాజీకి ఘన నివాళులు



**అక్షరవిజేత,పాపన్నపేట :** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, మరణం లేని మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ అధ్యక్షులు సంతోష్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ప్రసాద్ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రధాన చౌరస్తాలో గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాద్ హింద్ పౌజు స్థాపించి, మీరు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అని స్వతంత్ర ఉద్యమంలో చాటి చెప్పిన మహావీరుడు నేతాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినయ్,విగ్నేష్, నిఖిల్ రెడ్డి, రవికుమార్,ప్రవీణ్, సుధాకర్, శివ,భవాని ప్రసాద్, అంజి, నరేష్,నితిన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చంది గ్రామంలో గాంధీజీ విగ్రహానికి కలర్ పాడైపోయి ఉన్న విగ్రహాన్ని చూడలేక. గ్రామానికి చెందిన అబ్దుల్ లతీఫ్ సొంత నిధులతో పెయింటింగ్ తీసుకువచ్చి స్వతాగా పెయింటింగ్ వేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు.

